17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
13 శనివారం, జులై 2024 పేజీలు: 08

# రేషన్ బియ్యంలో కిరికిరి

## డబ్బాతో కలిపి బియ్యం తూకం
## అడిగితే అప్పుడెంచేస్తున్నారని దబాయింపు

ప్రొద్దుటూరు, క్రైమ్, మేజర్‌న్యూస్ : పేదలకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని చోటా నేతలు వదలడంలేదు.మీకు అన్ని బియ్యం మీకే ఇస్తే మాకేంటిలాబం అంటూ తమకక్కుర్తిని ఎప్పుడు చాటుకుంటూనే ఉన్నారు. ఎవరైనా అధికారులు దాడి చేస్తే వారివెంటున్న నాయకులు చూసుకుంటారన్న దీమ వీరిది. ఈపరిస్థితిని మార్చే నాయకుడు ఎవరు లేరన్న దుస్థితే పే దలకు మిగిలింది.ఆ వివరాలు ఇలా... గత జూన్ నెలవరకు పాత ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని సరఫరా చేసేది. ఇప్పుడు ఈప్రభుత్వం వచ్చాక అన్నీ పారదర్శకంగా జరుగుతాయని అందరూ భావించారు.ప్రభుత్వాలు మారినవెంటనే డిలర్లు తక్షణమే మారుతుండడం ఎప్పటినుండో ఆనవాయితీగా వస్తూనేఉంది. ఇప్పుడూ అదే జరిగింది. కానీ మేమిమీ తక్కువ తిన్నామా, పాత డీలరు ఒకటి తింటే మేము రెండు తింటాం అన్నట్లుగా కొందరు డీలర్లు మెదటి నెలనుండే మొదలు పెట్టారు. గత మూడు నాలుగు రోజులుగా కొత్త డీలర్లు పాత వాహనంలోనే బియ్యం పంపిణీ చేస్తున్నారు. బియ్యం రావాల్సినదానీకంటే తక్కువ రావడంతో కొందరు డీలర్లను ఇదేమిఅ న్నాయమని అడిగారు. పాతడీలర్లు ఇస్తే తప్పులేదు.. మేమిస్తే తప్పా..అంటూ ఎదురుప్రశ్నించడంతో నోరుమూసుకున్నారు. డీలర్లకు పై స్థాయి నాయకుల అండ ఉందిని పేదలకు ఎప్పుడూ భయమే. అందుకే డీలర్లు ప్రభుత్వం ఉన్నన్ని రోజులు మాకెంభయం అన్న 8లో

# ఆర్టీసీ ఏఎన్ఎల్ పార్సిల్ కార్గోలో దొంగలు పడ్డారు

**రూ. 40 వేలు విలువ చేస్తే వస్తువులు మాయం**
**గతంలో లక్షల విలువ చేసే సెల్ ఫోన్ పార్సిల్ మాయం**
**లబోదిబో మంటున్న బాధితులు**
**మాకు సంబంధం లేదంటున్న కార్గో ఇన్‌చార్జి**



రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండుతో అనుబంధంగా ఉన్న ఏఎన్ఎల్ పార్సిల్ కార్గో కార్యాలయంలో రూ.40 వేలు విలువ చేస్తే వస్తువులు డెలివరీ ఇవ్వలేదని బాధితుడు జాబీర్ తెలిపారు. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సుండుపల్లె మార్గంలోని జాబిర్ సెల్ పాయింట్ కు సంబంధించిన మెటీరియల్స్ ను బుధవారం నాడు కడప పాత బస్టాండ్ లోని ఆర్టీసీ ఏఎన్ ఎల్ కార్గోలు బుక్ చేయడం జరిగిందన్నారు. గురువారం నాడు పట్టణంలోని ఆర్టీసీ కార్గో పాయింట్‌కి వెళ్లి పార్సెల్ డెలివరీ ఇవ్వాలని అడగా ఇంకా రాలేదని కార్గో యాజమాన్యం తెలిపిందన్నారు. అనంతరం శుక్రవారం నాడు వెళ్లి అడుగ్గా ఇంకా రాలేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఆర్టీసీ డ్రైవర్ భాస్కర్ రెడ్డిని విచారించగా వచ్చిన పార్సెల్ అన్ని కార్గో పాయింట్లు ఇచ్చినానని తెలిపారు అన్నారు. నా పార్సెల్ ఇంకా రాలేదని కార్గో పాయింటు ఇన్‌చార్జి సర్దార్ బాబును అడగ్గా మాకేం సంబంధము మాకు తెలియదు అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారన్నారు. బుధవారం నాడు కడప పాత బస్టాండ్ లో బుక్ చేసిన స్లిప్పును చూపించినా కూడా మాకు తెలియదు

# ఇండస్ట్రియల్ హబ్బుగా కొప్పర్తి

## కొత్త కంపెనీలు వచ్చేందుకు కృషి చేస్తా
## కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి





చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : కొప్పర్తి పారిశ్రామిక వాడను ఇండస్ట్రియల్ హబ్బుగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి తెలిపారు. శుక్రవారం కొప్పర్తి పరిధిలోని ఇండస్ట్రియల్ ప్రాంతాన్ని పరిశీలించారు ఎమ్మెల్యే రాకతో డిక్సన్ కంపెనీ అధికారులు, స్థానిక సర్పంచ్ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొప్పర్తికి చిన్న చిన్న కంపెనీలు తెచ్చి యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. అయితే మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడీ కొప్పర్తి పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అప్పటికి పారిశ్రామిక వాడలు వచ్చి ఉంటే నిరుద్యోగ సమస్య ఉండేది కాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య వెంటాడుతుందన్నారు. ఎసిఐఐసి కొప్పర్తి నందు పారిశ్రామిక వాడను సందర్శించి జోనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి ఎమ్మెల్యే వెంట ఉండి పారిశ్రామిక వాడలో ఏర్పాటు అయిన పరిశ్రమలను చూపించడం జరిగింది. అలాగే పారిశ్రామిక వాడలో ఉన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కొత్త కంపెనీలు తెచ్చేందుకు తమ ప్రభుత్వం సుముకుతం వ్యక్తం చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దా నం మేరకు తమ ప్రభుత్వ హయాంలోనే నిరుద్యోగులకు భరోసా కల్పిస్తా మన్నారు. అంతేకాకుండా ఫైర్ స్టేషన్, మెడికల్ హాస్పిటల్ వచ్చే విధంగా తమ వంతు కృషి చేస్తానన్నారు. రాత్రి వేళల్లో కొప్పర్తి పరిసర ప్రాంతాలలో పోలీసు గస్తీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా ఎస్పీ తో మాట్లాడీ బెస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరము టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర మంలో పుత్తా లక్ష్మిరెడ్డి, సర్పంచ్ సుజాతమ్మ, స్థానిక మండల నాయకులు జనార్దన్ రెడ్డి కమలాపురం, పెండ్లిమర్రి సికెదిన్నె నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర ధరలు కట్టడి చేస్తాం

## ఎమ్మెల్యే మాధవి రెడ్డి

కడప అగ్రికల్చర్ మేజర్‌న్యూస్. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేస్తూ పేద ప్రజలకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించడం జరుగుతుందని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి తెలిపారు శుక్రవారం కడప నగరంలో రైతు బజార్లో సబ్సిడీ ధరలతో నిత్యావసర సరుకులు అందించ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి ప్రారంభించారు. నిత్యవసర సరుకుల ధరలు అధికంగా ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు గత ప్రభుత్వం సంక్షేమం పేరుతో రూపాయి ఇచ్చి పది రూపాయలు రాబట్టే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు నాటి పరిస్థితులను గుర్తించిన టిడిపి అధినేత చంద్రబాబు తన అధికారంలోకి వస్తే నిత్యావసర సరుకుల ధరలు అదుపులో ఉంచుతామని చెప్పినట్లుగా నేడు కడప రైతు బజార్ తో పాటు మండీ బజారు ఇతర షాపింగ్ మార్పులలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకు నిత్యవసరాలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ రాబోయే కాలంలో అమలుకు చర్యలు చేపట్టి ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా కృషి చేయడం జరుగుతుందన్నారు అలాగే కడప నియోజవర్గ



ప్రజల ఆశలకు అనుగుణంగా తెలుగుదేశం పని చేయడం జరుగుతుందన్నారు రైతు బజార్లో నెలకొన్న సమస్యలతో పాటు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డితో పాటు టిడిపి నేతలు ఇతర నాయకులు రైతు బజార్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళా కారాగారంలో సదస్సు




కడప లీగల్ మేజర్‌న్యూస్: జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ అధ్యక్షురా లు జి శ్రీదేవి ఆదేశాల మేరకు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి సంస్థ ఇచార్జ్ సెక్రటరీ కె ప్రత్యూష కుమారి సూచనల మేరకు ట్రైనీ న్యాయమూర్తులు ఎం చంద్రశేఖర్ రెడ్డి, కంది సురేంద్రారెడ్డి లు కడప నగరం లో ఉన్న మహిళా కారాగారంను విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాన్ 7లో

# ఈ పండు ఒక్కసారి తింటే నెలకు సరిపడా శక్తి



తొండూరు మేజర్ న్యూస్ తొండూరు మండలంలోని టి తుమ్మలపల్లె గ్రామానికి చెందిన ఓ రైతు డ్రాగన్ ఫ్రూట్స్ పండ్ల తోటలు సాగు చేస్తున్నారు. ఆరోగ్యం కోసం రాత్రి సమయాల్లో ఆహారం తీసుకోవడం మానేసి మరి పండ్లు తీసుకోవడం ఈ మధ్యకాలంలో ఎక్కువగా కనిపిస్తుంది. ఎందుకంటే మనిషి మూడు పూటలా రైస్ తీసుకోవడం ద్వారా షుగర్ బీపీ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్న తరుణంలో 40 సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరూ రాత్రి సమయంలో పండ్లు తీసుకుంటూ చక్కని డైట్ మెయింటైన్ చేస్తున్నారు. అయితే అటువంటి పండ్లలో కూడా అనేక రకాలు ఉంటున్నాయి. ముఖ్యంగా మనిషి లో శక్తిని పెంచే డ్రాగన్ ఫ్రూట్ ఒక్కటి తీసుకుంటే చాలు నెలకు సరిపడా శక్తి వస్తుందంటూ పలువురు పేర్కొంటారు. అటువంటి డ్రాగన్ ఫ్రూట్ ఇతర రాష్ట్రాల నుంచి మన ప్రాంతాలకు గతంలో ఎగుమతి అయ్యేవి. ప్రస్తుతం మన ప్రాంతాలలో కూడా పుష్కలంగా ఆ డ్రాగన్ ఫ్రూట్ పంట పండడంతో అందుబాటులో సైతం అధికంగా పండ్లు ఉండడంతో ప్రజలు కొనేందుకు తినేందుకు మొగ్గుచూపుతున్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి శివాలయం వద్ద ఒక కారు ప్రమాదవశాత్తు ఫుట్పాత్ పై ఉన్న తోపుడు బండ్లను ఢీకొని పక్కనే ఉన్న శివాలయం గోడను ఢీకొనడంతో గోడ పడిపోవడం తోపుడు బండ్ల వారికి స్వల్ప గాయాలు కావడం జరిగింది అయితే ఈ ప్రమాదం కేవలం అతివేగంతోనే జరిగిందని స్థానికులు తెలిపారు అయితే పడిపోయిన గోడ గురించి టిడిపికి చెందిన ముక్క రూపనంద రెడ్డి తన యుడు సాయి వికాస్ రెడ్డి హుటాహుటిన వచ్చి అక్కడ అందర్నీ పరామర్శించి పడిపోయిన గోడను పునర్మింప చేశాడు.

# నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చెన్నూరు మేజర్ న్యూస్: రెండవ శనివారం దృష్ట్యా మండలంలోని 33,11 కేవీ సబ్ స్టేషన్లలో విద్యుత్ ప్రసారానికి మరమ్మతులు చేయవలసిన ఉన్నందున చెన్నూరు మండలంలోని సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో శని వారం విద్యుత్తు మరమ్మతుల దృష్ట్యా సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్తు ఏఈ రామలింగారెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రజలపై అదనపు భారం వేయడం తగదు: డీహెచ్‌పిఎస్



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: నగరపాలక సంస్థ పరిధిలో 2021 సంవత్సరం నుంచి సుమారు 30 వేల ఇళ్లకు రివైజ్ పన్నుల పేరిట రాష్ట్రంలో ఏ నగర పాలక సంస్థ పరిధిలో, మున్సిపాలిటీలలో లేని విధంగా పన్నుల భారాన్ని పెంచేందుకు కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాలను జారీ చేయడం విడ్డూరమని దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె మునెయ్య, జిల్లా అధ్యక్షుడు ఇమ్మానియేల్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక హెూచిమిన్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మునెయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నగరపాలక సంస్థలో గాని మున్సిపాలిటీలో గాని అదనంగా పన్నులు పెంచకపోయినా కడప నగర పాలక సంస్థ పరిధిలో పన్నులు పెంచి ప్రజలపై భారాల మోపడం తగద న్నారు. జిల్లాలోని నగర, పట్టణ ప్రాంత ప్రజలపై ఆస్తి పన్ను భారం పడనుం దని యధావిధిగా కట్టే పన్నుకు తోడుగా ఏప్రిల్ ఒకటో తేది నుంచి 15 శాతం ఆస్తి పన్ను పెరగడం జరిగిందన్నారు. 2021 నుంచి ఇంటి ప్లాన్ తీసు కొని నిబంధనలు పాటించని, అదనపు నిర్మాణాలు చేపట్టిన ఇళ్లకు ఐదు రెట్లు పన్నులు పెంచడం సరైనది కాదన్నారు. నగరంలో ఇప్పటికే మురికివాడలలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా ఉందని అన్నారు మౌలిక వసతులు రోడ్లు, తాగునీరు లేవని పైపై మెరుగులకు, సర్కిళ్ల పునర్నిర్మాణాల అభివృద్ధి పేరిట లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం సరైంది కాదన్నారు

# ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించొద్దంటూ ఎంపీడీవో, ఏపీవోకు వినతి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని ఎస్ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతిని మార్చవద్దంటూ గ్రామానికి చెందిన నూరు మంది మహిళలు శుక్రవారం ఉదయం స్థానిక ఎంపీడీవో, ఏపీవోకు వినతి పత్రాలను అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా జ్యోతి ఉపాధి హామీ పనుల్లో కొత్తగా పనిచేసేదని ప్రస్తుతం ప్రభుత్వం మారిన వెంటనే జ్యోతిని తీసివేసి మణెమ్మను ఫీల్డ్ అసిస్టెంట్‌గా వేయడం దారుణమని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా కొత్తగా చేరిన మణెమ్మ కూలీల పట్ల అసభ్యంగా మాట్లాడుతూ దుర్భాషలాట్లాడతాదని మహిళలు ఫిర్యాదు చేశారు. రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న జ్యోతి ప్రతి ఒక్కరి పట్ల గౌరవంగా ఉండేదని కేవలం ప్రభుత్వం మారిందని కక్ష సాధిం పుతో గ్రామంలో కొంతమంది అధికార పార్టీకి చెందిన నాయకులు మణిమ్మ ను ఫీల్డ్ అసిస్టెంట్‌గా వేయడం దారుణమని, గతంలో ఉన్న ప్రభుత్వం ఇటువంటి వాటిల్లో ఎప్పుడు లేదని మహిళలు ఎంపీడీవోతో చర్చించారు.

# చంద్రబాబు హామీతో ధరలు తగ్గుదల

## కడప ఎమ్మెల్యే మాధవి

కడప అర్బన్ మేజర్ న్యూస్: తమ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడం జరిగిందని కడప ఎమ్మెల్యే మాధవి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న రైతు బజార్‌ను ఆమె భర్త టిడిపి జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డితో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం 1 రూపాయి ఇచ్చి పన్నుల పేరుతో 10లాక్కొనే వారని విమర్శించారు సిఎం చంద్రబాబు చెప్పిన విధంగా రైతు బజార్లో రేట్లు తగ్గించి ఎన్డీయే కూటమి ధరలను ప్రజలకు అందుబాటు లోకి తెచ్చిందని వెల్లడించారు అనంతరం శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే సిఎం చంద్రబాబు హామీలను అమలు చేస్తూ తన చిత్త శుద్ధిని చాటుకుంటున్నారని అన్నారు 3 నెలల బాకీ తీర్చి వృద్ధులకు పింఛన్ల పంపిణీ చేశారని తెలిపారు బహిరంగ మార్కెట్లో సరుకుల ధరలు తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని చెప్పారు

# మాదకద్రవ్యాలు, పర్యావరణంపై అవగాహన సదస్సు




పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ అండ్ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. డి.ఎస్.పి వినోద్ కుమార్ మాదక పదార్థాల విని యోగంతో నష్టపోతారని, వాటిని వినియోగించి జీవితాలను బుగ్గిపాలు చేసుకోవద్దని, బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. కళాశాలలో సి.ఐ.మోహనకుమార్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్. బి.శ్రీనివాసులు, డాక్టర్. సి.బాలనారాయణ, ఎన్.ఎస్.ఎస్ పి.ఒ డాక్టర్.యు.శ్రీనిత, డాక్టర్. ఎస్. సుగుణ, డాక్టర్.కె.విజయలక్ష్మి, ఓబుల పతి, హైమవతి, లిఖిత, వాణి, గంగిరెడ్డి,రెడ్డమ్మ, మహేంద్రనాథ్‌రెడ్డి, గౌతమి పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి : ఏఐటీయూసీ



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలం లోని అంకా లమ్మ గుడి వద్ద భవన నిర్మాణ కార్మికుల ముఖ్య కార్యకర్తల సమావేశం పిరయ్య అధ్యక్షతన జరిగినది ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా భవన నిర్మాణ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రామాంజనేయులు లింగన్న, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ కార్మికుల సమస్యలు అధికారులు త్వరగా పరిష్క రించాలి తెలిపారు. వారు మాట్లాడుతూ బోర్డు పునర్దించి పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్, సమస్యలపైన నేటి ప్రభుత్వం సమగ్ర విచారణ చేసి కార్మికులకు రావలసిన డెత్ బర్త్ , క్లైములు, పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్, భవన కార్మిక నాయకులు పిరయ్య కాశయ్య, రమణ రెడ్డి, శ్రీను, షరీఫ్, రసూల్, పాపయ్య పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రతతో డయేరియా దూరం



కాశి నాయన మేజర్ న్యూస్ : విద్యార్థులు వ్యక్తిగత మరియు పరిసరాల శుభ్రతను పాటించడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చునని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భవ్య తెలిపారు. శుక్రవారం కాశినా యన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్.ఎం. రవీంద్రబాబు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టాప్ డయేరియా కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో భవ్య మాట్లా డుతూ డయేరియా వ్యాధి ఎలా వ్యాపిస్తుందో విద్యార్థులకు వివరిం చారు. వాంతులు, బేదులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే స్థానికంగా అందు బాటులో ఉన్న ఆరోగ్యకార్యకర్తనుసంప్రదించాలన్నారు. ఆహారం తినే ముందు మరియు తిన్న తర్వాత చేతులను సబ్బుతోశుభ్రంగా కడుగుకోవాలన్నా రు. కాచి చల్లార్చిన నీరు తరచూత్రా గాలన్నారు. డయేరియా వచ్చిన వాళ్ళు ఓ ఆర్ ఎస్ కలిపిన నీరు తరచుగా తీసుకుంటూ ఆరోగ్య కార్యకర్తను సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేసే వంట నిర్వాహకులు పరిశుభ్రతను పాటించాలన్నారు. చేతులు సబ్బుతో ఎలా శుభ్రం చేసుకోవాలో భవ్య ఆచరణలో చేసిచూపించారు. అనంతరం విద్యార్థు లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది రాఘవరెడ్డి, ఆదిలక్ష్మి, పద్మ, సుహాసిని, భారతి, ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, మహేష్ కుమార్, పరిమళ జ్యోతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# అచ్చివెల్లిలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అచ్చివెల్లి లో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం నిర్వహించడమైనది. ఈ సందర్భం గా సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య మాట్లడుతూ దోమ పుట్టుకను నివారించాలి. దోమ కాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి ప్రమాద కరమైన వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. ముఖ్యంగా దోమల వ్యాప్తిని నివారిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు, దోమల నివారణకు ప్రతి శుక్రవారము డ్రైడే ఫ్రైడెగా నిర్ధారించి వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్ళి ఇంటి పరిసరాల్లో ఉన్న చెత్త, చెదరాలను తొలగింపజేయడంతో పాటు మొక్క లు, నీటి కుండీలు, రుబ్బు రోళ్లు లో ఉన్న నీటిని నిల్వలను తొలగింప చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. దోమ వ్యాప్తి నివారణలో భాగంగా కదలిక లేని నీటి నిల్వలపై దోమలు గుడ్లు పెట్టీ 8 నుండి 10 రోజులలోపు దోమగా రూపాంతరం చెందుతుందని ప్రజలకూ వివరిస్తున్నారు అని సిద్ధయ్య అన్నారు. కార్యక్రమములో సి. హెచ్.ఓ. శివ సౌజన్య, అరోగ్య కార్యకర్త సర స్వతి. సచివాలయం సెక్రటరీ ప్రసన్న, ఆశా కార్యకర్త భారతి పాల్గొన్నారు.

# వీధి కుక్కల బెడద తీరేదెలా ఎలా?



తొండూరు మేజర్ న్యూస్ తొండూరు మండలంలో వీధి కుక్కల బెడదతో ఇప్పుడు ప్రజలు బెంబేలెత్తు తున్నారు. వీధి కుక్కలు చిన్న పిల్లలను, వృద్ధులను కరవడమే కాక, మేకల,గొర్రెల పై దాడులు చేసి వాటి ప్రాణాలు తీస్తున్నాయి. ఇదే నెలలో రెండు రోజుల వ్యవధిలో వీధి కుక్కలు గొర్రెల, మేకలపై వరుసగా దాడి చేసి 32 జీవల ప్రాణాలు బలిగొన్నాయి. ఇనగలూరు గ్రామానికి చెందిన చిట్టిబోయిన సుధాకర అనే గొర్ల కాపరి గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేయగా ఆరు గొర్రెలు మరణించాయి. తాజాగా అదే గ్రామానికి చెందిన సుంకర బాల గంగయ్య చిట్టిబోయిన గంగయ్య అనే గెర్రెల కాపరుల, రోగాలు రాకుండా తన మేకలకు టీకాలు వేపించి,దొడ్లో తొలి మిగతా గెర్రెలు మేపేందుకు అడవికి వెళ్లి, తిరిగొచ్చే చూసేసరికి,దొడ్లో ఉన్న గెర్రెల పై వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో 10-15 కేజీల వరకు ఉన్న 15 మేకలకు పైగా మృత్యువాత పడ్డాయి. వాటి విలువ సుమారు రూ.లక్షల యాభై వేల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ఇనగలూరు గ్రామంలో వీధి కుక్కల బెడద ఉంది,జీవాలపై వీధి కుక్కలు దాడి చేసి ప్రాణాలు బలిగొనగా ఇప్పుడు ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వీధి కుక్కల పై చర్యలు చెప్పటేందుకు చట్టాలు సహకరించకపోవడంతో స్థానిక అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోతున్నారు. దీంతో గ్రామాల్లోని శునకాల బెడదతో ప్రజలకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉన్నతాధికారులు చొరవ చూపి వీధి కుక్కల బెడద నుంచి కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# శుభ్రతను పాటించండి : ఎంఈఓ



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండలంలోని ప్రాథమిక ఉన్నత మరియు ప్రాథమికోన్నత ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలందు పిల్లలను పరిశుభ్రత గురించి తెలియజేయాలంటూ కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి శివ ప్రసాద్ బాలుర ఉన్నత పాఠశాల నందు ప్రార్ధన సమయంలో పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత కాచి చల్లార్చిన నీరు త్రాగుతూ, చేతులను శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు. అందు వల్ల డెంగ్యూ వ్యాధి, మలేరియా, ట్రైపాడ్ మొదలు సీజనల్ వ్యాధులు నుంచి వాటినివారణ ఉపాయల గురించి ఉపాధ్యాయులు విద్యార్థు లకు అవగాహన కల్పించలని తెలిపారు. పాఠశాలలో ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు తరగతి గదికి వెళ్ళినప్పుడు చరవాణి తీసుకొని వెళ్లరాదని, బోధించబోయే పాటలపై పూర్తి అవగాహనతో తరగతి గదులకు వెళ్లాలని తెలియజేశారు.

# బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలి



కడప సిటి మేజర్ న్యూస్: తమ బేడా బుడగ జంగం కులానికి ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేసి తమ జాతి పిల్లల భవిష్యత్తును కాపాడాలని ఆ సంఘం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పస్తంఅంజి అన్నారు శుక్రవారం నగరంలోని ఆ సంఘం ఆధ్వర్యంలో స్థానిక బేడా బుడగజంగం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పస్తం అంజి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందని టిడిపి అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి తరుపున సిఎంకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. 2018లో చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉండగా ఆయన ఇంటి దగ్గర ఉండవల్లిలో తమ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మహాసభ జరిగిందని చెప్పారు చంద్రబాబు సభలో మాట ఇచ్చి తమ కోసం జేసీ శర్మ కమిషన్ వేశారని గుర్తు చేశారు. ఈ కమిషన్ రాష్ట్ర మంతా తిరిగి బుడగజంగం వారికీ ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వొచ్చుని ప్రభు త్వానికి నివేదిక ఇచ్చిందన్నారు. చంద్రబాబు క్యాబినెట్‌లో తమ కులాన్ని ఎస్సిలుగా తీర్మానించి కేంద్రానికి పంపుతామని హామీ ఇచ్చారని తెలిపారు. సమావేశంలో డి రాముడు పి ఆంజనేయులు సి వెంకటయ్య కె.లక్ష్మయ్య పాల్గొన్నారు

# ప్రతి కుటుంబానికి జీవిత బీమా తప్పనిసరి

## సూపరింటెండెంట్ కిరణ్



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: తపాలా ప్రొద్దు టూరు డివిజన్ పోస్టల్ సూపరిటెండెంట్ జి.కిరణ్ శుక్రవారం జమ్మల మడుగు సబ్ డివిజనల్ ఆఫీసు నందు గ్రామీణ తపాల ఉద్యోగులకు తపాలా జీవిత బీమా పాలసీల పైన ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ కిరణ్ మాట్లాడుతూ తపాలా జీవిత బీమా ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా తీసుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలని గ్రామీ ణ తపాల ఉద్యోగులకు తెలియజేశారు. అనంతరం తపాలశాఖలో ఉన్న డిఓపి సర్వీసెస్ ఎస్‌బి, ఆర్‌డి, టిడి, సుకన్య, పిపిఎఫ్ వంటి పథకాలను దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్‌ను సంప్రదించి తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం జమ్మల మడుగు పోస్టల్ ఇన్స్పెక్టర్ అనిల్‌రెడ్డి మాట్లాడుతూ తపాల జీవిత బీమా రేపటి కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక భరోసానిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జమ్మలమడుగు సబ్ డివిజనల్ మెయిల్ ఓవర్సీస్, మురళి, జయాకర్, పోస్ట్ మాన్లు,గ్రామీణ తపాలా ఉద్యోగులు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

## కన్నతీర్థంలో ఆషాడ శుక్రవారం శుద్ధ సప్తమి ప్రత్యేక పూజలు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మల మడుగు పరిధిలోని ప్రఖ్యాత శైవ క్షేత్రమైన కన్నెతీర్థంలో ఈరోజు ఆషాడ శుక్రవారం శుద్ధ సప్తమి సందర్భంగా వేలాది సంఖ్యలో భక్తాదులు శ్రీబాలా త్రిపుర సుందరేశ్వరీ సమేత సుందరేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, యాగాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ కన్నెతీర్థం క్షేత్రంలో శ్రీ బాలా త్రిపురసుందరేశ్వరి అమ్మవారికి, సుందరేశ్వర స్వామికి ఆషాడ శుక్రవారం, శుద్ధ సప్తమి వంటి ప్రత్యేక దినాల్లో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వ హిస్తే సకల ఆయురారోగ్యాలు లభించడమే కాకుండా గ్రహ సమస్యలు, దృష్టి సమస్యలు తొలగిపోయి కుటుంబంలోని సభ్యులందరూ ఆరోగ్యంగా ఉంటా రని, సకల అష్ట ఐశ్వర్యాలు లభిస్తాయని తెలిపారు.

# ఉక్కును విస్మరిస్తే సహించం




కడప సిటి మేజర్ న్యూస్: ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తే విద్యాలయాలను ఉద్యమ నిలయాలుగా మారుస్తామని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ ప్రభు త్వానికి హెచ్చరించారు. కడప వైఎస్సార్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం రాష్ట్ర విభజన నేపథ్యంలో కడప జిల్లాలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని నరేంద్ర మోడీ సర్కార్ నాడు హామీ ఇచ్చిందని గుర్తు చేశారు గడిచిన 10సంవత్సరాలలో కడప ఉక్కు ఏర్పాటలో కేంద్రం అల సత్వం వహిస్తోందని మండిపడ్డారు నిత్యం కరువు, ఆత్మహత్యలు, నిరుద్యోగం సీమలో పెరుగుతోం దన్నారు ప్రస్తుత కేంద్ర మంత్రి సీఎం రమేష్ నాయుడు నాడు కడప ఉక్కు కోసం పది రోజులు ఆమరణ దీక్షలు చెబితే జిల్లాలో ఉన్న విద్యార్థులోకం మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు సమావేశంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య జిల్లా నాయకులు షాజహాన్, సద్దాక్, ఫైరోజ్, రమణ శ్రీనివాసులు, రసూల్, భాష పాల్గొన్నారు.

# 29వ తేదిన కడపలో ర్యాలీ, ధర్నా



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఈ నెల 29వ తేదీన రాష్ట్ర మాల మహానాడు (రామాజీ ఇమ్మాని యేల్ వర్గం) ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహిస్తున్నామని రాష్ట్ర మాల మహానాడు జిల్లా అధ్యక్షులు వుల్లి కిరణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 29 సోమవారం ఉదయం 10 గంటలకు కడప ఆర్టీసీ బస్టాండ్ దగ్గర వుండే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలి అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల నిర్వహించాల్సిన పౌర హక్కుల దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల నిర్వహించాలని రాష్ట్ర మాలమహానాడు డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులో రావలసిన నష్టపరిహారం తక్షణమే అందించాలని, హత్యలకు గురి అయిన ప్రతీ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదు కోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా విజిలెన్సు మానిటరింగ్ కమిటీలు వేయాలని, అణ గారిన ప్రజల ఉన్నతి కోసం దళితులపై కొనసాగుతున్న కుల వివక్షత నిర్మూలన కోసం వారి అభివృద్ధి కోసం ప్రతి నెల అవగాహన సదస్సులు నిర్వహించాలనే డిమాండ్లతో ర్యాలీ, నిరసన వుంటుందని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్రమాల మహానాడు రాష్ట్ర సమన్వయకర్త మేకల ఏసురత్నం, జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ ఓబులేసు, జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య పాల్గొన్నారు.

# అల్తాఫ్ హుస్సేన్‌పై చర్యలు తీసుకోవాలి

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : గత నెల జరిగిన సాధారణ ఎన్నికల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా ఎంపీడీవో ఆఫీస్‌లో నవరత్నాల లోగోను పెట్టడం మంచిది కాదని అది తీసివేయమని కోరగా, అది నా ఇష్టం నా సొంతంగా వేయించుకున్నాను, తీసివేయమని చెప్పటానికి నువ్వు ఎవరు అని మండల టిడిపి అధ్యక్షుడిని నానా దుర్భాషలాడినట్లు గతంలో కొన్ని పత్రికలలో ప్రచురించడం ప్రజలకు తెలిసిన విషయమే. ఈ విషయంపై ఆయన ఎన్నికల అధికారి వారి దృష్టికి తీసుకుని పోవడం కూడా జరిగినది. ఇప్పుడు ఈ విషయంపై తగు విచారణ జరిపి అల్తాఫ్ హుస్సేన్‌పై చర్యలు తీసుకోవలసినదిగా జడ్పీ సీఈఓకి వినతి పత్రం అందజేశారు.

# ఆరోగ్య కమిటీ సమావేశం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని నిడ్జి గ్రామ ఆరోగ్య కమిటీ గ్రామ సర్పంచి అనురాధ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. లింగవిపక్షత, బేటి బచావో బేటి పడావో, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం గురించి, ఆడపిల్లలు గల గర్భవతులు స్కానింగ్ చేయించుకొని ఆడపిల్ల అని తెలిస్తే, అబార్షన్ చేయించుకొనుట చట్టరీత్యా నేరమని, గర్భవతులుగా ఉన్నటువంటి మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషక పదార్థాల గురించి సమావేశంలో చర్చించారు హెల్త్ ఎడ్యుకేటర్ నాగముణి రెడ్డి ఏఎన్ఎంలు మహిళా పోలీసులకు గర్భవతులకు వారి అత్త మామలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు అతి సారా నివారణకు ఓఆర్ఎస్, జింకు టాబ్లెట్, వాడాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వాటర్ పైప్ లీకేజీలు ఉంటే సర్పంచికి కోరారు. ఈ సమావేశంలో ఎంయల్ హెచ్ పి, సెక్రటరీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన జయచంద్రారెడ్డి



ములకలచెరువు, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ శ్రీధర్‌ను శుక్రవారం రాయచోటి కలెక్టర్ వారి కార్యాలయంలో తంబళ్లపల్లె నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి, సమస్యలు గురించి కలెక్టర్‌తో చర్చించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి గిరిధర్‌రెడ్డి, సీడ్ మల్లికార్జుననాయుడు, ప్రసాద్‌రెడ్డి, వైజీ సురేంద్ర, సిద్ద, సూరి పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ శ్రీధర్‌ను తంబళ్ళపల్లె నియోజకవర్గ జన సేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ ములకలచెరువు మండల ఉపాధ్యక్షులు లక్ష్మీ నారాయణ, గుమ్మిశెట్టి గోపాలకృష్ణ, పవన్‌రెడ్డి, రామా శ్రీనివాస్, టీడీపీ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి సునీత పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఒంటిమిట్ట మేజర్ న్యూస్ 132/33 కె.వి ఒంటిమిట్ట సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న మరమ్మత్తుల కారణంగా నేడు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతున్నట్లు ఒంటిమిట్ట డిఈఈ మురళీధర్ రెడ్డి ఒంటిమిట్ట మండల ప్రజలకు శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్‌లోని మరమ్మతుల కారణంగా నేటి ఉదయం 8 :00 గంటల నుంచి 1:00 వరకు 33/11 కెవి ఒంటిమిట్ట, ఎస్ కే ఆర్, సాలాబాద్, మండపం పల్లె, పాటూరు, పెద్దపల్లి, సిద్ధవటం, లింగంపల్లి సబ్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని, విద్యుత్ అధికారులకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలియజేశారు.

# పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలి

## ఎంపీడీవో రామచంద్రారెడ్డి



వీరబల్లి, మేజర్ న్యూస్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యాన్ని ప్రతి రెండు రోజులకు ఒకసారి బ్లీచింగ్‌తో శుభ్రం చేసుకోవాలని ఎంపీడీవో రామచంద్రారెడ్డి సిబ్బందికి సూచించారు శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలి కల విద్యాలయాన్ని ఆకస్మిక అతనికి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన విద్యాలయం చుట్టూ కంపచెట్లు ఉండడం పాఠశాల చుట్టూ అపరశుభ్రంగా ఉండటంతో ఆయన పాఠశాల సిబ్బందిపై మండిపడ్డారు పాఠశాల పరిసరాలు ఎంత అధ్వానంగా ఉన్నాయని నిర్వాంత పోయారు వెంటనే బ్లీచింగ్‌తో శుభ్రం చేశారు అనంతరం పాఠశాల సిబ్బందికి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రెండు రోజులకు ఒకసారి పాఠశాల పరిసర ప్రాంతాల్లో సాని టేషన్ చేయించాలని వాటర్ ట్యాంకులు శుభ్రం చేయాలని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో ఉన్న కంప చెట్లను తొలగించాలని ఆ గ్రామ కార్యదర్శిని ఆదేశించారు.కార్యక్రమంలో మండల వైద్యాధికారులు మనిషా ఎంఇఓ కృష్ణయ్య పాల్గొన్నారు.

# శ్రీ భుజంగేశ్వర స్వామి దేవస్థానం ప్రహరీని ఢీకొన్న కారు



రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు పట్టణంలోని మైన్ రోడ్డు వైపు ఉన్న శ్రీ భుజంగేశ్వర స్వామి దేవస్థానం ప్రహరీ గోడను శుక్రవారం నాడు ఉదయం 8 సమయంలో ఒక కారు అదుపుతప్పి ఢీ కొనగా దెబ్బతిన్న ప్రహరీ గోడను పరిశీలించి స్థానిక నాయకులను పిలిపించి తక్షణం ప్రహరీ గోడ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ బత్యాల చంగల్ రాయుడు సూచించారు. ఆయన ఆదేశానుసారం వెంటనే ఆ ప్రహరీ గోడ నిర్మాణాన్ని మొదలుపెట్టారు, ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు ఉప సర్పంచ్ నార్జాల హేమరాజ్, యువ నాయకులు పోతురాజు నవీన్, సోడిశెట్టి భాస్కర్, ఆర్యవైశ్య సంఘం కొప్పరపు అరవింద్, పోతురాజు సుమన్, జోగినేని మల్లికార్జున, సోడిశెట్టి మణి, కైలసాని కళ్యాణ్, అంకిపల్లి భువనేశ్వర్ ఇంకా పలువురు కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

# బిఏ రాజు స్వామికి వరించిన పద్మ ప్రతిభ అవార్డు-2024

## - సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా ప్రదానం



మదనపల్లె, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన పావని చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బిఏ రాజు స్వామికి పద్మ ప్రతిభ అవార్డు-2024 వరించింది.ప్రొద్దుటూరుకు చెందిన మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్‌లో గురువారం జరిగిన ఎనిమిదవ వార్షికోత్సవ కార్యక్రమంలో పద్మ ప్రతిభా అవార్డు-2024లు ప్రధానోత్సవం జరిగింది.ఈ సందర్భంగా ఉచిత ఆయుర్వేద వంశ పారంపర్య వైద్యులుగా, వడ్డెర వృత్తి కార్మికుడిగా సేవలు అందిస్తున్న డాక్టర్ బి.ఎ.రాజు స్వామికి మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు ఛైర్మన్ న్యాయవాది డా.కె.చక్రవర్తి ద్వారా చలనచిత్ర నటులు సుమన్ చేతులు మీదుగా జ్ఞాపిక, సర్టిఫికెట్ తోపాటు పుష్ప గుచ్ఛం అందించి,శాలువతో సన్మానించారు.బిఏ రాజు చేపట్టిన సేవ కార్యక్రమాలను గుర్తించిన మనం ఫౌండేషన్ వార్షికోత్సవానికి ఆహ్వానించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ హీరో సుమన్ చేతుల మీదుగా రాజు స్వామికి పద్మ ప్రతిభ అవార్డుతో గౌరవించింది.ఈ సందర్భంగా బిఏ రాజు స్వామి మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి పురస్కారంతో గౌరవించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.ఈ స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఉంటానన్నారు.అవార్డు అందించిన మనం ఫౌండేషన్ అధినేత చక్రవర్తికి, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాయితీతో నాణ్యమైన బియ్యం,కందిపప్పు విక్రయాలు

## ప్రజలకు అందుబాటులో ప్రత్యేక కౌంటర్లు



మదనపల్లె, మేజర్‌న్యూస్: బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరిగిపోతూ సామాన్యులు కొనుగోలు చేసి తినలేని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో తక్కువ ధరలకు నాణ్యమైన ప్రధాన నిత్యావసర సరుకులైన బియ్యం, కందిపప్పులను ప్రజలు కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంచాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు మదనపల్లి పట్టణంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడమైనదని అన్నమయ్య జిల్లా పౌర సరఫరాల శాఖ,కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదేశాలు జారీ చేశారు.ఇందులో భాగంగా మదనపల్లి పట్టణంలోని శ్రీరాధాకృష్ణ ట్రేడర్,అప్పారావువీది,శ్రీ లక్ష్మి నరసింహ జనరల్ స్టోర్, అప్పారావువీది,రాజేశ్ ట్రడర్స్ అప్పారావు వీది, నవ్య జనరల్ స్టోర్,అప్పారావు వీది,విష్ణు ట్రేడర్,అప్పారావు వీది,బాలాజి ట్రేడింగ్ కంపెనీ,అప్పారావువీది,ది ఏపిఐఐసి బిల్డింగ్ డీ మార్ట్ ఏదురుగా సిటీయం రోడ్డు మదనపల్లి, డి మార్ట్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, మదనపల్లి, రిలయన్స్ స్టోర్ ఎస్బిఐ కాలనీ, మదనపల్లి, రిలయన్స్ స్టోర్, మల్లికార్జున సర్కిల్,మదనపల్లి రిలయన్స్ స్మార్ట్ స్టోర్ బసినికొండ,పుంగనూరు రోడ్,మదనపల్లి విశాల్ మెగా మార్ట్ నందు బహిరంగ మార్కెట్ లో ప్రస్తుతం ఫైన్ రకం (స్టీము రైస్)రూ.55.85 పైసలు ఉండగా రూ.49లకు ఫైన్ రకం (రా రైస్) ప్రస్తుతం రూ.52.40 పైసలు ఉండగా రూ.48 లకు దేశవాళి కందిపప్పు ప్రస్తుతం రూ.174లు ఉండగా రూ. 160లకు సదరు ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఈ నెల 11వ తేది నుండి ప్రజలకు అందు బాటులో విక్రయించడం జరుగు తుందని తెలిపారు.కావున సరుకులు అవసరమైన వారికి ఆధార్ కార్డు పై మనిషికి ఒక్కంటికి ఒక కేజీ కందిపప్పు,5 కేజీలు బియ్యం చొప్పున విక్రయించబడునన్నారు.కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోన వలసిందిగా కోరారు.

# మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

## పోష్ చట్టం పటిష్టంగా అమలు డిఆర్ఓ గంగాధర్ గౌడ్




కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: జిల్లాలో పోష్ యాక్ట్ 2013 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డీఆర్వో గంగాధర్ గౌడ్ అధికారుల ను సూచించారు. శుక్రవారం గ్రీవెన్స్ హాల్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్ అట్ వర్క్ ప్లేస్ (పోష్ ఆక్ట్-2013)పై శిక్షణ కార్యక్రమం డిఆర్ఓ గంగాధర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లా డుతూ మహిళలకు పనిచేసే ప్రదేశాల్లో లైంగిక వేదింపులపై పోష్ చట్టం రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఈ చట్టంపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా స్థాయి లో లోకల్ కంప్లైంట్ కమిటీని(ఎల్ సి సి) ఏర్పాటు చేయడం జరిగిందన్నా రు.ఈ కమిటీకి చైర్ పర్సన్‌గా స్పెషల్ కలెక్టర్ కౌసర్ భాను, కన్వీనర్ గా ఐసిడిసి పిడి శ్రీలక్ష్మి వ్యవహరిస్తారని, ఇద్దరు ఇతర సభ్యులు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉంటారని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు (ఆర్గనైజ్డ్,అనార్గనైజ్డ్) సంస్థల్లో పని చేస్తున్న ప్రతి మహిళకు ఈ చట్టం వర్తిస్తుందని తెలిపారు. ఈ చట్టం ముఖ్య ఉద్దేశం ఎవరైతే మహిళా ఉద్యోగి వేధింపులకు గురైతే ఈ చట్టం ద్వారా పరిహారం దొరుకుతుందన్నారు. పదిమంది పైగా ఉద్యోగులు పనిచేసే ప్రతి ప్రభుత్వ సంస్థల్లో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ (ఐ.సి.సి)ని చైర్ పర్సన్ ముగ్గురు సభ్యులతో తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసుకొని ఏమైనా కంప్లైంట్స్ ఉంటే పరిష్కరించాలని అన్నారు. పోష్ ఆక్ట్ చైర్‌పర్సన్ స్పెషల్ కలెక్టర్ కౌసర్ భాను మాట్లాడుతూ పోసో యాక్ట్ 2013 పై విస్తృతంగా మండల, విలేజి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. వేధింపులకు గురైన మహిళల ఫిర్యాదులను నాణ్యతగా గా పరిష్కార మార్గం చూపాలని పేర్కొన్నారు.పోష్ ఆక్ట్ కన్వీనర్ ఐసిడిఎస్ పిడి లక్ష్మీ మాట్లాడుతూ 1997 సం.లో రాజస్థాన్ లోని భన్వారీ దేవి అనే మహిళా ఉద్యోగి లైంగిక వేధింపులకు గురైన నేపథ్యంలో సుప్రీంకోర్టు పోష్ ఆక్ట్ 2013 మార్గదర్శకాలు రూపొందిం చడం జరిగిందన్నారు. శిక్షణ కార్యక్రమం అనంతరం డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్ చేతుల మీదుగా పోష్‌యాక్ట్-2013 పోస్టర్లను విడుదల చేశారు.ఈ సమా వేశంలో దిశా డిఎస్పీ రమాకాంత్, కడప ఇన్చార్జ్ ఆర్డిఓ వెంకటపతి, జమ్మల మడుగు ఆర్డిఓ శ్రీనివాసులు, విద్యా శాఖ అధికారి అనురాధ ,సోషల్ వెల్ఫేర్ డీడీ సరస్వతి , అడా వైస్ చైర్మన్ నందన్, డి ఆర్ డి ఎ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పిడి సురేష్, బీసీ వెల్ఫేర్ వెల్ఫేర్ అధికారి బ్రహ్మ య్య,ఇతర జిల్లా అధికారులు, పోలీసు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఏఎన్ఎల్ పార్సిల్ కార్గోలో దొంగలు పడ్డారు

మొదటి పేజీ తరువాయి



మాకు సంబంధం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని బాధితుడు వాపోయాడు. ఈ సంఘటనపై రాయచోటి డిపో మేనేజర్ విచారించి బాధితులకు తగు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో ఇదే ఆర్టీసీ ఏఎన్ఎల్ కార్గో లో లక్షల విలువచేసే సెల్ ఫోన్ బాక్సులు ఇదే తరహాలో చోరీకి గురైన కూడా కార్గో యాజమాన్యం మాకు తెలియదు బుక్ చేసిన చోటనే అడగాలని నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని బాధితుడు వాపోయాడు. ఇదే కార్గో పాయింట్లు వరుసుగా ఇన్ని సంఘటనలు జరుగుతున్నా కూడా ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు తమ సంస్థకు అనుబంధంగా ఉన్న ఏఎన్ఎల్ కార్గో పాయింట్ పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తెలుగు యువత విభాగానికి తగిన ప్రాధాన్యతనివ్వండి

## చమర్తి జగన్‌మోహన్ రాజుకు నాదెండ్ల అరుణ్ తేజ్ విజ్ఞప్తి



మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి తెలుగు యువత విభాగం క్రియాశీలకు పాత్ర పోషించిందని,దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ విభాగానికి తగిన ప్రాధాన్యతనివ్వాలని రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజును మదనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ్ కోరారు.మదనపల్లె పట్టణంలోని దేవత నగర్ నందు గల టిడిపి రాజంపేట పార్లమెంట్ పార్టీ కార్యాలయానికి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు విచ్చేశారు.నాదెండ్ల అరుణ్ తేజ్,తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డిలను పార్టీ కార్యాలయానికి రావాలని చమర్తి జగన్ మోహన్ రాజు కోరడమైంది.ఆయన పిలుపు మేరకు ఇరువురు కార్యాలయానికి వెళ్లారు.పార్టీ అధికారంలోకి రావడం చాలా సంతోషంగా ఉందంటూ జిల్లా అధ్యక్షుడికి పుష్ప గుచ్ఛం అందచేశారు.అనంతరం కొంతసేపు పార్టీ పరిస్థితులపై చర్చించారు. గత వైసీపీ ప్రభుత్వంలో మదనపల్లి తెలుగు యువత సభ్యులపై పెట్టిన అక్రమ కేసులు పెట్టడం,బెదిరింపులకు గురి చేసిన విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.వీరి సమస్యలను విన్న జిల్లా అధ్యక్షులు పార్టీ కోసం కష్ట పడిన వారి మీద కేసులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో లేనప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని పార్టీ బలోపేతానికి కృషి చేశామని,నేడు అధికారంలోకి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని,మాలాంటి వారికి తగిన గుర్తింపు నివ్వాలని ఆయనను కోరారు.దీనిపై స్పందించిన చమార్తి జగన్మోహన్ రాజు కచ్చితంగా మీలాంటి వారికి తగిన ప్రాధాన్యత కలిపిస్తామంటూ భరోసానిచ్చారని స్పష్టంగా చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

# సీజనుల వ్యాధులపై అవగాహన కలిగించాలి

## మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ఈనెల 1వ తేదీ నుంచి ఆగస్టు 30 తారీఖు తేదీ వరకు జరిగే స్టాప్ డయేరియా ప్రోగ్రాం లో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ వీడియో కాన్ఫరెన్స్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలి, శుక్రవారం డ్రై డే గా పాటించాలని, ఇంటి చుట్టుపక్కల మొక్కలను కంప చెట్లను తొలగించుకోవాలి, కాలువలో చెత్తలు వేయరాదు,ఆరు బయట మలవిసర్జన చేయరాదు మరియు ప్రోత్సహించరాదు, ముఖ్యంగా్గునీరు వేడి చేసి త్రాగునీరుగా ఉపయోగించుకోవాలి, నిల్వగల ఆహార పదార్థాలను వినియోగించరాదు ఇంటి బయట కొబ్బరి చిప్పలు టైర్లు మొదలగునవి నీరు నిల్వ ఉండే అవకాశం గల వస్తువులను తొలగించాలి, తినే తిండి పదార్థములు వాటిపైన తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సచివాలయ సిబ్బందికి తెలిపారు. వార్డు శానిటేషన్ సెక్రటరీలకు, అడ్మిన్‌లకు, ప్లానింగ్ సెక్రటరీలకు ఈ వర్షాకాల సీజన్లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటే మనం సీజనల్ వ్యాధుల నుండి కాపాడుకొనగలము అవి రాకుండా ఏమేమి జాగ్రత్తలు తీసుకుని వలెను వాటి గురించి క్లుప్తంగా తెలియజేసి వారందరూ కూడా పులివెందుల పట్టణంలో ప్రతి ఒక్క ఇంటిని సందర్శించి పట్టణ ప్రజలకు సీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించి ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొనవలనని మరియు పట్టణంలో ఎక్కడైనా త్రాగునీరు మురికి నీటిలో కలుషితమైన ప్రదేశాలను గాని గుర్తించి వెంటనే సంబంధిత సిబ్బందికి తెలిపాలని మున్సిపల్ కమిషనర్ జి. రమణారెడ్డి తెలపడం జరిగినది. ఈ మీటింగ్ నందు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అజయ్ సానిటరీ ఇన్స్పెక్టర్ టీ. మురళీధర్ సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# కలవరపెడుతున్న ఖరీఫ్..?

- దోబూచులాడుతున్న మేఘాలు
- పదునెక్కని పంట పొలాలు
- ఆందోళనలో అన్నదాతలు



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్ : ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ సగటు రైతును కలవరపెడుతోంది. ఒకవైపు దోబూచులాడుతున్న మేఘాలు... మరో వైపు పదునెక్కని పంట పొలాలు దీంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ దఫా నైరుతి రుతుపవనాలు కరుణించాయి. అనుకున్నట్లుగానే ముందస్తుగా రాష్ట్రంలోకి ప్రవేశించాయి. వీటి ప్రభావం కారణంగా కాసిన్ని చినుకులు రాలాయి. పంట పొలాలు కూడా పదును కావడంతో ఏరువాక సేద్యాలు కూడా పూర్తి చేసుకుని విత్తనంలోకి దిగారు. ఇంత వరకు బాగానే ఉంది. అదును పదును కలిసి రావడంతో వేరుశనగ, పత్తి పంటలు సాగు చేశారు. విత్తన సమయంలో వచ్చిన వర్షాలు ఆ తరువాత మటుమాయమయ్యాయి. విత్తనం సాగించి నెల పైనే కావస్తోంది. పైర్లు మొలక దశలో ఉన్నాయి. ప్రస్తుతం వర్షం కోసం నిరీక్షిస్తున్నారు. వర్షం కోసం రైతన్నలు ప్రతిరోజు ఆకాశం వైపు తలెత్తి చూస్తున్నా వరుణుడు మాత్రం కరుణించలేదు. వాతావరణంలో వచ్చిన మార్పుల పరిణామాల నేపథ్యంలో ఆకాశం మేఘావృతం అవుతున్నా చినుకు రాల్లేదు. నేలను తడిపి వెళుతున్న వర్షాలు రైతులకు ఏమాత్రం సంతృప్తిని ఇవ్వలేదు. ఇదిలా ఉండగా ఏటా ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే వేరుశనగ విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది. సాగుకు విపరీతమైన ఖర్చులు రావడం, దిగుబడి చేతికందిన తర్వాత గిట్టుబాటు ధర లేకపోవడం ఇత్యాది కారణాల కారణంగా వేరుశనగ విస్తీర్ణం తగ్గినట్లు రైతులు అభిప్రాయ పడుతున్నారు. కేవలం పది శాతం మంది రైతులు మాత్రమే వేరుశనగ సాగు చేశారు. మిగిలిన రైతులు వేరుశనగకు ప్రత్యామ్నాయంగా పత్తి వేశారు. అటు వేరుశనగ ఇటు పత్తి మధ్యస్థితికి చేరాయి. పదను వర్షాలు వస్తే వైరు కాస్త ఎదుగుదలకు నోచుకుంటుంది. ఆ తరువాత పూత దశ ఆ తర్వాత పిందె దశ ద్వారా దిగుబడి ప్రక్రియ మొదలవుతుంది. వేలాది రూపాయలు వెచ్చించి పంటలు వేశారు. దిగుబడి పై ఎన్నో ఆశలు నింపుకున్నారు. ఈ దశలో వర్షం వస్తే సాగు రైతుకు కాస్త ఊరట లభిస్తుంది. ఈ ఏడాది ఖరీఫ్ లో సర్వం ఎదురొడ్డి పోరాడుతున్న అన్నదాతకు ప్రకృతి సహకరించాలని, ఆశించిన దిగుబడి సాధించాలని ఆశిద్దాం.

## ఎంపి సిఎం రమేష్‌ను సన్మానించిన అమీర్ బాబు



కడప కల్చరల్ మేజర్ న్యూస్: బిజెపి అభ్యర్థిగా సిఎం రమేష్ నాయుడు అనకాపల్లి ఎంపీగా అఖండ మెజార్టీతో గెలిచి మొదటిసారిగా కడపకు వచ్చి సందర్భంగా కడప పెద్ద దర్గాను సందర్శించారు ఇందులో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వివిఎస్ అమీర్ బాబు శుక్రవారం దుర్గా లో ఆయన ను కలిసి బుకే అందించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఆయనతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కడప తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ప్రధాన కార్యదర్శి జల తోటి జయకుమార్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, కడప నగర మైనార్టీ మాజీ అధ్యక్షులు ఇమ్రాన్, మృత్యుంజయ కుంట నూర్ భాషా పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని కలిసిన శివప్రసాద్



సిద్ధవటం మేజర్ న్యూస్ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రులు నారా లోకేష్‌ను ఇటీవల కలిసి రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో భూ అక్రమాలు ఇతర అంశాలపైన మంత్రి వర్యులకు వివరిం రాజంపేట నియోజకవర్గ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పొట్ట శివ ప్రసాద్ తెలియజేశారు.

## సియం రమేష్‌కు మండల నాయకులు స్వాగతం



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ అనకాపల్లి భారతీయ జనతా పార్టీ లోక్ సభ సభ్యుడు సీఎం రమేష్‌కు కడప విమానాశ్రయంలో శుక్రవారం ఒంటిమిట్ట మండల తెలుగు దేశం పార్టీ నాయకులు గజ మాలతో ఘనంగా స్వాగతం పలికా రు. పూలమాలవేసి సత్కరించారు. కార్య క్రమంలో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకట నరసయ్య, నరసింహులు, ఓబులేని. సుబ్బమ్మ, సుబ్రహ్మణ్యం, శ్రీహరి, రామకృష్ణ, కాంట్రాక్టర్ వెంకటరమణ, రేవెళ్ల బాల మునయ్య, రఘురాం రెడ్డి, కొత్తపల్లి మురళీమోహన్, చెర్లోపల్లి రమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చిన్నకొత్తపల్లి మధుసూదన్, సయ్యద్. చాంద్ భాషా, వినోద్ రెడ్డి, మఠం రాజు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

### ఎంపీడీవో రామకృష్ణ వెల్లడి



కలికిరి మేజర్ న్యూస్ : గృహ నిర్మాణ పనులు వేగంగా చేయాలని ఎంపీడీవో రామకృష్ణ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయంలో గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ దశల్లో ఉన్న 720 గృహాలను ప్రతివారం పనుల్లో ప్రగతి చూపించాలని, విద్యుత్ శాఖ సంబంధించిన సమస్య ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని, రహదారి పనులు, గృహ నిర్మాణానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ, విద్యుత్, నీటిపారుదలశాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## శివాలయం ప్రహరీ పునర్నిర్మాణం చేపట్టిన ఎన్‌డిఏ కూటమి నాయకులు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: కారు ప్రమాదంలో కూలిపోయిన ప్రహరీ గోడను ఎన్డీఏ కూటమి నాయకులు రైల్వే కోడూర్ టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులు జనసేన ఇంచార్జ్ తాతంశెట్టి నాగేంద్ర ఎన్డీఏ కూటమి నాయకుల ఆదేశాల మేరకు రైల్వే కోడూరు శివాలయం ప్రహరీ గోడను పునర్నిర్మాణం చేపట్టారు ఈ కార్య క్రమంలో పోతురాజు నవీన్ నార్చాల హేమ కొప్పరపు అరవింద్ రాకేష్ ఉంగరాల చిన్న భువన పాల్గొన్నారు

## సీఎం రమేష్‌ను కలిసిన ముక్కారూపానంద రెడ్డి, అరవ శ్రీధర్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మొట్టమొదటిసారిగా ఉమ్మడి కడప జిల్లాకు రావడంతో రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్లు కడప ఎయిర్పోర్ట్ నందు కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎంపీ గారిని ఘనంగా పూలమాలతో సన్మానించి మరెన్నో పదవులు అలంకరింప చేయాలని వారు ఆకాంక్షించినట్లు వారు తెలిపారు రైల్వేకోడూరు దీర్ఘకాలిక సమస్య పట్ల స్పందించి న్యాయం చేయాలని వారు ఎంపీకి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, తాతంశెట్టి నాగేంద్ర, గల్లా చలపతి,గునిపాటి కిరణ్, గునిపాటి రాయుడు పాల్గొన్నారు.

## తెగుళ్లతో చీనీ చెట్లను కొట్టివేత



తొండూరు మేజర్ న్యూస్ తొండూరు మండలంలోని చీనీ పంట లకు వింత వైరస్‌తో తెగులు సోకుతోంది. దీంతో వందలాది చెట్లు ఎండిపోతు న్నాయి, రైతులు లక్షలాది రూపాయలు నష్ట పోతున్నారు.మండలంలోని పలు గ్రామా ల్లో రైతులు చీనీ పంటను చేస్తున్నార్ను భద్రంపల్లె గ్రామానికి చెందిన బి,గణేష్ రెడ్డి మూడు ఎకరాల్లో చీనీ తోటను సాగు చేశారు. రెండు పంటలు తీసుకున్న తరువాత చెట్లకు వైరస్ తెగులు సోకటంతో చెట్లు మొత్తం ఎండి పోయాయి. దీంతో చేసేది ఏమీలేక గురువారం చీనీ చెట్లను జేసిపి సహాయంతో 410 చీనీ చెట్లను తొలగించారు. వింత వైరస్ సోకటంతో ఒక్కొక్క చెట్టు ఎండి పోతోం ది. ఎండిన చెట్లను ప్రస్తుతం చీనీ తోటలో పంట మంచి కాపు దశలో ఉంది. ప్రతీ చెట్టుకు కాయలు కూడా విరగ్గాశాయి.ఓవైపు నీటి తడులు ఇస్తున్నా చెట్లు ఎండిపోతూ ఉండటంతో రైతు లబోదిబోమంటున్నార్ను ఉద్యాన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## మురుగు నీటి సమస్య పరిష్కారం



చాపాడు మేజర్ న్యూస్ మండల పరిధిలోని మదూరు గ్రామ పంచాయతీ, చిన్నవర దాయ పల్లె గ్రామములో గత అయిదేళ్ళుగా ఇళ్ళ మధ్య నీరు నిలిచి కంపు కొడుతున్న విషయం మండల అధికారు లకు తెలిపినా పరిష్క రించ లేదని, శుక్రవారం జరిగిన మండల సమావేశంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌ఏ యాదవ్ దృష్టికి ఆ పంచాయతీ కార్యదర్శి తీసుకురావడంతో వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని అధికారులను అదేశించడం జరిగింది, తక్షణమే స్పందించిన ఆదికారులు స్థానిక పోలీస్‌ల సహకారంతో మురుగు నీరు తొలగించడం జరిగింది.ఎన్నో ఏండ్ల నుండి పరిష్కారం కాని సమస్యను 3గంటలలోనే పరిష్కరించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు

## ఎమ్మెల్యేను కలిసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణం లోని నెహ్రూరోడ్డు నందు తెలుగుదేశంపార్టీ కార్యాలయానికి శుక్రవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ని కలసిన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , బద్వేల్ టిడిపి ఇన్ ఛార్జ్ రితీష్, ప్రొద్దుటూరు యువ నాయకులు సూర్య ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com
13 శనివారం, జులై 2024

# డయేరియాను అరికట్టలేని దద్దమ్మ ప్రభుత్వం

### తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: డయేరియాను అరికట్టలేని దద్దమ్మ ప్రభుత్వంగా చంద్రబాబు ప్రభుత్వం తయారైందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం వేంపల్లె విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా డయేరియా వ్యాధి రోజు రోజుకు ఎక్కువతోందని, ఆసుపత్రులన్ని డయేరియా రోగులతో కిటకిటలాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పారిశుధ్యం పడకేసిందన్నారు. సంపద కేంద్రాలు దరిద్ర కేంద్రాలుగా తయారైన్నట్లు తులసిరెడ్డి మండిపడ్డారు. డయేరియా అరికట్టేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

**తల్లికి వందనంపై స్పష్టత ఇవ్వాలి..**

తల్లికి వందనం పథకంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని తులసిరెడ్డి అన్నారు. స్కూళ్లకు వెళ్లే ప్రతి విద్యార్థికి, ఏడాదికి రూ. 15 వేలు ఇస్తామని టిడిపి తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందన్నారు. జీఓ 29 ప్రకారం స్కూళ్లకు పంపే ప్రతి తల్లికి, ఏడాదికి రూ. 15 వేలు ఇస్తామని పేర్కొందని, దీని బట్టి చూస్తే ఒక తల్లికి ముగ్గురు బిడ్డ లున్నా ఏడాదికి రూ. 15 వేలు మాత్రమే వస్తుందన్నారు. ఇది మాట తప్పడం అవుతుందని, జీఓ 29 ని సవరించి ప్రతి విద్యార్థికి, ఏడాదికి రూ.15 వేలు తల్లి ఖాతాల్లో వేస్తామని స్పష్టత ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని సూచించారు.

# కురబలకోట ఎంపీపీ,జడ్పీటీసీలు రాజీనామా చేయాలి

### టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ డిమాండ్



కురబలకోట, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లి నియోజకవర్గం కురబలకోట మండలంలో ఎంపీపీ, జడ్పీటీసీలు తమ పదవులకి రాజీనామా చేయాలని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. వైయస్సార్సీపీ పార్టీకి చెందిన ఎంపీపీ దస్తగిరి,జడ్పీటీసీ బైసాని జ్యోతి ఐటి మంత్రి నారా లోకేష్ బాబుపై అనుచిత వ్యాఖ్యలతో హేళనచేస్తూ మాట్లాడారని,దానికి వెంటనే క్షమాపణ చెప్పాలని కోరుతూ టీడీపీ వర్గాలు శుక్రవారం తలపెట్టిన మండలస్థాయి సర్వసభ సమావేశం ముట్టడికి రాగా ఈ సమావేశానికి మండల స్థాయి వైకాపా ప్రజా ప్రతినిధులెవ్వరూ హాజరు కాలేదు.మంత్రిపై అనుచిత వ్యాఖ్యలతో రెచ్చిపోయిన నాయకులు ఎవ్వరూ రాకపోవడంతో సభ వాయిదా వేశారు.దీంతో టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఎంపిడిఓ కార్యాలయం ఎదుట జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ ఆధ్వర్యంలో నైతిక విలువలు లేని వైకాపా ప్రజా ప్రతినిధులు వెంటనే రాజీనామా చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ టీడీపీ వాణిజ్య విభాగాల అధ్యక్షులు ఎల్లారెడ్డి,వెంకటరమణా రెడ్డి,పిచ్చలవాండ్లపల్లి సర్పంచ్ సురేంద్ర,తెట్టు ఉపసర్పంచ్ భాస్కర,పులగంటి సూరి,రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి సదాశివ,పార్లమెంట్ కార్యదర్శి మోహనరెడ్డి,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అయూబ్ బాషా,బిజేపీ మండలాధ్యక్షులు రజాక్,మునీంద్ర,బాబు,శంకర్ రెడ్డి, రమేష్, మధుకర్ రెడ్డి, చంద్రశేఖర్ రాజు, లక్ష్మన్న, నరసింహులు, షమీర్, మల్లికార్జున, ఆలంవల్లి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులను కలిసిన బొమ్మిశెట్టి పురుషోత్తం




మదనపల్లె, మేజర్‌న్యూస్: పలువురు రాష్ట్ర మంత్రులను, ఎపి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులను మదనపల్లి పట్టణానికి చెందిన రాష్ట్ర చేనేత విభాగం నాయకులు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు బొమ్మిశెట్టి పురుషోత్తం మర్యాదపూర్వకంగా కలుసుకొన్నారు.అలాగే వారికి పుష్పగుచ్చం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత, జలవనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, బిసి సంక్షేమం, జౌళి వస్త్ర శాఖ మంత్రి ఎస్.సవిత, రవాణా క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డిలతోపాటు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులను కలుసుకొని వారికి అభినందనలు తెలిపి శుభాకాంక్షలు చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు రాష్ట్ర మంత్రుల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని ఆకాంక్షించారు.ముఖ్యంగా మదనపల్లి నియోజకవర్గ కేంద్రం నీరుగట్టువారి పల్లె చేనేత రంగానికి గుర్తింపు తెస్తూ సిల్క్ సిటీగా పేరు గడించిందని ఈ నేపథ్యంలో చేనేత రంగానికి తగిన గుర్తింపుతో పాటు ప్రాధాన్యతనివ్వాలని, చేనేత కార్మికులను అదుకోవాలని కోరడం జరిగిందన్నారు. అంతేకాకుండా చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని,సిల్క్ రాయితీ కొనసాగించాలని కోరామని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు



రాజంపేట, మేజర్‌న్యూస్: బడిఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్‌జెఎస్ఎం జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భారతి తెలిపారు. శుక్రవారం కొత్త బోయినపల్లి గ్రామంలో విద్య ప్రదేశం కార్యక్రమంలో భాగంగా విద్యా ర్థుల ఇళ్లకు వెళ్లి పాఠశాల, విద్య ఆవశ్యకతపై తల్లిదండ్రులకు అవగాహన క ల్పించారు. పిల్లలను పాఠశాలలకు పంపించాలని సూచించారు.ఉచిత విద్యతో పాటుగా పూర్తిస్థాయి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు అందు బాటులో ఉన్నా రన్నారు. ఈ సందర్భంగా విద్యా ప్రవేశం పోస్టర్ వెలిగించారు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.యం.డి. షఫీ, యస్. శారదా,డి. శ్రీలత,పి.శివయ్య, పి.జనార్దన్, దండుసుబ్బారెడ్డి, కె.వి.రమణనా యుడు, యస్.వి. రామ రాజు, యన్. అమరావతి, ఏ. శివ ప్రసాద్, యస్. ప్రభాకర్‌రావు, మజ్జారి చెన్నకేశవులు, పి.యల్.యన్.వి. ప్రసాద్ రావు, పి.డి.యం. ఈశ్వర్ నాయక్, పి.విజయ బాస్కర్, యం.రెడ్డి బాబు, బి. శేషగిరి, దార్ల శ్రీనివాసులు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# కోరం లేక ఆగిన సర్వసభ్య సమావేశం

కురబలకోట, మేజర్ న్యూస్ : శుక్రవారం జరగవలసిన సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. మండలంలో 13 మంది ప్రాదేశిక సభ్యులు ఉన్నారు. కోరం కావాలంటే సుమారు 7 మంది సభ్యులు రావాలి..అయితే ఒకరిద్దరు తప్ప ఎవరూ రాకపోవడంతో ఎంపీడీవో సమావేశాన్ని వాయిదా వేశారు. తర్వాత జరిగే సమావేశ తేదీని తెలియజేస్తామని ఆయన తెలిపారు.

# మోడెం నారాయణ జ్ఞాపకార్థం ఆనంద నిలయంలో అన్నవితరణ

### మోడెం శ్రీనివాసరావు,మోడెం శివప్రసాద్ వెల్లడి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : స్వర్గీయ మోడెం నారాయణ జయంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం వారి కుమారులు మోడెం శ్రీనివాసరావు (సాయి విద్యానికేతన్ హైస్కూల్,మదనపల్లి),మోడెం శివ ప్రసాద్ (తపస్య అకాడమీ కలికిరి)లు శుక్రవారం ఆనంద నిలయంలోని వృద్ధులకు భోజన వసతి కల్పించారు.ఈ సందర్భంగా మోడెం శ్రీనివాసరావు,శివ ప్రసాద్ మాట్లాడుతూ మా తండ్రి మా మధ్య భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన జ్ఞాపకాలు చిరస్థాయిగా మాతోనే ఉంటాయన్నారు.ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ఆనంద నిలయంలోని వృద్ధులకు భోజన వసతి కల్పించడం ఆనందంగా ఉందన్నారు. నిరాదరణకు గురైన పండుటాకుల అలనా పాలనా చూస్తున్న ఆనంద నిలయం నిర్వాహకులను అభినందించారు.భవిష్యత్తులో తన వంతు సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం ఆనంద నిలయం నిర్వాహకులు మాట్లాడుతూ మోడెం నారాయణ జ్ఞాపకార్థం వృద్ధులకు ఒక పూట భోజనం ఏర్పాటు చేసిన ఆయన కుమారులు శ్రీనివాసరావు,శివ ప్రసాదులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.అదేవిధంగా వృద్ధులు భోజనం చేయడానికి స్టూల్స్ పెట్టుకుని ఇబ్బంది పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లగా 6 భోజనం టేబుల్స్ అందజేస్తామని తెలియజేశారన్నారు.వారికి ఆనంద నిలయం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# మిట్స్ కళాశాలలో ఐపీఎఫ్ సెంటర్ ఏర్పాటుకు అనుమతి



కురబలకోట, మేజర్‌న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)కు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సూక్ష్మ,చిన్న అండ్ మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ (ఎంఎస్ఎంఈ) వారు కళాశాల నందు రూ.100 లక్షలతో ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (ఐపీఎఫ్సీ)ను స్థాపించడానికి అనుమతి లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి మొదటి విడతగా రూ.40 లక్షల ఫండ్‌ను అందించినట్లు ఆయన అన్నారు.ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ (మేధో సంపత్తి) (ఐపీ) ఫైలింగ్ సేవలు, ఎంఎస్ఎంఈలు,స్టార్టప్‌లు,ఫ్యాకల్టీ మరియు పరిశోధకులకు మేధో సంపత్తి హక్కుల (ఐపీఆర్)కి సంబంధించిన సేవలను అందించడానికి మంచి అవకాశాన్ని తమ కళాశాలకు అందించినట్లు ఆయన అన్నారు. ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటరును కళాశాలకు అందించిన సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖకు కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కృతజ్ఞతలు తెలియజేశారు.దీనికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఆర్అండ్‌డి అడ్వైజర్ డాక్టర్ తులసిరామ్ నాయుడు, అసోసియేట్ డీన్ఆర్అండ్‌డి డాక్టర్ శివయ్యలు విడుదల చేశారు.

# ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి



పుల్లంపేట, మేజర్ న్యూస్ : పుల్లంపేట మండల స్పెషల్ ఆఫీసర్ గృహ నిర్మాణ శాఖ పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం మండల స్పెషల్ ఆఫీసర్లకు మరియు ఎంపీడీవోలకు సచివాలయ సిబ్బంది వీరందరూ కలిసి గ్రామపంచాయతీలో నిర్మాణంలో ఉన్న లేఔట్స్ గృహ నిర్మాణం త్రాగునీరు, డ్రైన్స్, పవర్ సప్లై మరియు రోడ్స్ నిర్మాణంలో వివిధ దశలలో ఉన్న గృహం లన్ని త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులతో మాట్లాడాలని వారిని మోటివేషన్ చేసి ఇంటి నిర్మాణాలను పూర్తి చేయవలసిందిగా కలెక్టర్ ఆదేశించారని, దీనిపైన మండల స్పెషల్ ఆఫీసర్ అయినటువంటి ఆర్డబ్ల్యూఎస్ డీఈ మహేష్ ఎంపీడీవో అధ్యక్షతన హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శులతో, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి హౌసింగ్ ఏఈ విజయ్ కుమార్ . ఆర్డబ్ల్యూసీ దినేష్. ఏపిఎం. ఏపీవో సచివాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రతి ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం

### క్యూర్ హాస్పిటల్స్ వైద్యులు డా.పార్థసారథి



కడప, మేజర్‌న్యూస్ : ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు క్యూర్ హాస్పిటల్స్‌లో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ కీళ్లు, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కె.పార్థసారధి తెలిపారు. శుక్రవారం నగరంలోని నాగరాజు పేటలో ఉన్న క్యూర్ హాస్పిటల్స్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కీళ్ల నొప్పులతో బాధపడుతున్నవారు ఈ శిబిరానికి రావాలన్నారు. ఈ శిబిరానికి విచ్చేసే వారిని ఉచితంగా తాను పరీక్షించి తగు వైద్య సలహాలు, సూచనలు అందజేస్తానని తెలిపారు. కీళ్ల ఎముకలు, నరాలు, వెన్నెముక సంబంధిత వ్యాధులకు తగు చికిత్సలు అందజేయడం జరుగుతుందన్నారు. క్యూర్ హాస్పిటల్స్ లో భుజము, మోకాలి కీళ్ళు అరిగిన వారికి ఇంజక్షన్ ద్వారా సత్వర ఉపశమనం కల్గిస్తామని చెప్పారు.అలాగే ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వై. చంద్రమౌళి బిపి,షుగర్, జ్వరాలు తదితరాలతో బాధపడే వారిని ఉచితంగా పరీక్షించి తగు చికిత్సలు అందజేస్తారన్నారు. ఆయాసం, ఉబ్బసం, వాంతులు, విరేచనాలు, గుండెనొప్పి ఊపిరి తిత్తుల ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని ఉచితంగా పరీక్షిస్తారన్నారు. ఉచిత అపాయింట్మెంట్ కొరకు 9553102102 అనే నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

## త్రిబుల్ ఐటీకి విద్యార్థి ఎంపిక



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు ఆదర్శ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్పులు సాధించిన ఐ. లిఖిత్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇడుపులపాయ వేంపల్లి త్రిబుల్ ఐటీకి ఎన్నికైనట్లు ప్రిన్సిపల్ కవిత విలేకరులకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ముగిసిన వైవీయూ పీజీ పరీక్షలు



కడప వైవీయూ, మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో గత నెల 28వ తేదీ నుంచి జరుగుతున్న పీజీ సెమిస్టర్ పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. విశ్వవిద్యాలయంలోని 29 శాఖల విద్యార్థులు 2,4 సెమిస్టర్ల పరీక్షలను రాశారు. చివరి రోజున వైవీయూ ఆర్ట్స్ బ్లాక్ లో జరుగుతున్న పరీక్షా కేంద్రాలను కులసచివులు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్. ఈశ్వర్ రెడ్డి లు తనిఖీ చేశారు దీంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆ విభాగం వెల్లడించింది.

## ఎం.పికి మండల నాయకులు స్వాగతం



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : అనకాపల్లి భారతీయ జనతా పార్టీ లోక్ సభ సభ్యుడు సీఎం రమేష్‌కు కడప విమానాశ్రయంలో శుక్రవారం ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గజమాలతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు మూకుమ్మడిగా మండల నాయకులు పూలమాలవేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కొమర. వెంకట నరసయ్య, మోదుగుల. నరసింహులు, ఓబులేని సుబ్బమ్మ, పామూరు . సుబ్రహ్మణ్యం, మోదుగల. శ్రీహరి, మామిళ్ల .రామకృష్ణ, కాంట్రాక్టర్ మునగపాటి .వెంకటరమణ, రేవెళ్ల . బాల మునయ్య, దున్నుతల.రఘురాం రెడ్డి, కొత్తపల్లి మురళీమోహన్, చెర్లోపల్లి రమణారెడ్డి, మలకాటపల్లి శ్రీనివాసులురెడ్డి, చిన్న కొత్తపల్లి మధుసూదన్, సయ్యద్. చాంద్ భాషా, వినోద్ రెడ్డి, మఠం రాజు తదితరులు పాల్గొన్నారు.

## కలుపు మందు తాగి గొర్రెలు మృతి



పెద్దమండ్యం, మేజర్ న్యూస్: పెద్దమండ్యం మండలంలోని ముసలికుంట గ్రామం,బండక్రింద తాండాకు చెందిన బొడ్డు నాయక్ మరియు రమేష్ నాయక్ అనే ఇద్దరు గొర్రెల కాపరులకు సంబంధించిన 85 గొర్రెలు కు గొర్రెల మందు అనుకోని గడ్డి నివారణకు ఉపయెగించే మందు తాపడంతో 11 గొర్రెలు వాటిలో రాత్రి 9 గంటల సమయంలో 4 గొర్రెలు అకస్మాత్తుగా మరణించాయి,మిగిలిన గొర్రెలు కింద పడిపోయాయి గొర్రెల కాపరులు, పెద్దమండ్యం మండల పశువైద్య అధికారి డా. ఉస్మాన్ రాత్రి సమాచారం ఇవ్వగా, తక్షణమే పశు వైద్యాధికారి మరియు వారి సిబ్బంది, సంఘటన స్థలానికి చేరుకుని మిగిలిన గొర్రెలు బలహీన పడడానికి కారణం పరిశీలించగా, గొర్రెల కాపరులు మొత్తం అన్ని గొర్రెలకు వారి ఇంట్లో ఉన్న ఆకలి మందు అనుకొని (పారాక్వాట్ డిచిక్లైడ్ 24%)అనే కలుపు సంహారక మందును అన్ని గొర్రెలకు పొరపాటున తాగించడం వలన జరిగిందని నిర్ధారించారు. మిగిలిన విష ప్రభావిత గొర్రెలకు యాంటీడోడ్ ఇచ్చి,సహాయక చికిత్స అందించారు,శుక్రవారం ఉదయం తంబళ్లపల్లె ఏరియా పశు వైద్యశాల నుండి డా.సుమిత్ర సహాయ సంచాలకులు ,పెద్దమండ్యం పశువైద్యులు డా, ఉస్మాన్ మరియు డా, విక్రమ్ రెడ్డి ,గొర్రెల మందను సందర్శించి , మొత్తం మందలో బలహీనంగా ఉన్న 11 గొర్రెలు మరణించాయి.మిగిలిన అన్ని గొర్రెలు ఆరోగ్యంగా ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెల కాపరులు ఏదైనా మందులు పెట్టేటప్పుడు జాగ్రత్త వహించాలని, పశువైద్యులను సంప్రదించి మందులు ఉపయోగించాలని అన్నారు. కలుపుమందు తాపీనా మిగిలిన గొర్రెలకు శక్తిని పొంది, సాధారణ స్థితికి రావడానికి సహాయక మందులు పంపిణీ చేసి తగిన సలహాలు సూచనలు అందించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తొండూరు, మేజర్‌న్యూస్ : శనివారం మరమ్మతు పనుల్లో భాగంగా విద్యుత్తు సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని తొండూరు విద్యుత్ శాఖ ఎఇ బి రమేష్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తొండూరు, మల్లెల, భద్రంపల్లి, ఉడవగండ్ల, సంతకొవ్వూరు,అగడూరు,గోటూరు గ్రామాలలో ఉన్న సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న ఫీడర్లకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపార్ను ప్రమాదకరంగా ఉన్న తీగలు, కంప చెట్లను తొలగించుటకు లైన్ క్లియర్ తీసుకుంటున్నామని మెరుగైన విద్యుత్తును అందజేయడం కోసం అన్నార్ను ఆయా గ్రామాల సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మెగా ఉచిత వైద్య శిబిరాన్ని విజయ వంతం చేయండి

### ఎంఏ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రటరీ నహవిల్ భాష



రాయచోటి, మేజర్ న్యూస్: రాయచోటి పట్టణంలో ఈ నెల 14 వ తేదిన నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఏం.ఏ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రెటరీ ఎస్ నహవీల్ భాష, లైఫ్ కేర్ క్లినిక్ వైద్యులు డాక్టర్ జక్రియ అహ్మద్, మాజీ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ లు కోరారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఏ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రటరీ నహవిల్ భాష మాట్లా డుతూ శిబిరము ఎంఏ వెల్ఫేర్ సొసైటీ, లైఫ్ కేర్ క్లినిక్, షిఫా ఆస్పత్రిల ఆధ్వర్యంలో నిర్వహింపబడుతుందన్నారు. పట్టణంలో ఎక్కువ శాతం పేదలు ఉన్న కొత్తపల్లి ప్రాంత ప్రజల సౌకర్యార్థం శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. పట్టణంలోని బడి కరిమియా మసీదు ఆవరణంలో శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిబిరాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబి,స్తారన్నారు. ఆయనతో పాటు ముఖ్య అతిథులుగా కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ కృష్ణారావు, మాజీ టీటీడీ బోర్డు సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు లు హాజరవుతారన్నారు. శిబిరానికి విచ్చేయు రోగులకు స్పెషలిస్ట్ డాక్టర్ లచే ఉచిత వైద్య సేవలు అందించబడతాయన్నారు. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు ఏజాస్ భాష, షేక్ రబ్బానీ, షేక్ మొహమ్మద్ గౌస్, ఖాదర్ బాషా (శివాజీ బీడి), షేక్ మన్సూర్ అలీ, అభు బాకర్, జాఫర్, జాబీవుల్లా, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ దస్తగిరి మంత్రి లోకేష్‌కు క్షమాపణ చెప్పాలి

### టీడీపీ నాయకులు డిమాండ్

కురబలకోట, మేజర్‌న్యూస్ : ఎంపీపీ దస్తగిరి, జడ్పీటిసి భర్త బైసాని చంద్రశేఖర్ రెడ్డిలు మంత్రి నారా లోకేష్ కు బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని లేదంటే మండల కార్యాలయంలోకి కాలు పెట్టనిచ్చేదేలేదని రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్ అన్నారు . పాదయాత్ర చేస్తున్న లోకేష్‌ను ప్రెస్ మీట్ పెట్టి వాడు వీడు అంటూ నానా బూతులు తిట్టారన్నారు. అంతేకాకుండా ఎంపీపీ దస్తగిరి మంత్రి లోకేష్ ఎవరికి పుట్టారని అనడమే కాకుండా అసభ్య పదజాలంతో రెచ్చిపోయారన్నారు.. ప్రజల సమస్యలు తీర్చాల్సిన ప్రజా ప్రతినిధులే సమావేశానికి రాకపోవడం పోవటం ఏమిటని ప్రశ్నించారు. మండలాన్ని దోచేసి దొంగ వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నారని విమర్శించారు. మండలంలోని వంకలు, వాగులు, గుట్టలు కూడా వీరు అమ్మేశారన్నారు.. ఇలాంటి వారా ప్రజాప్రతినిధులు అని దుయ్యబెట్టారు. దొడ్డిదారిని గెలిచిన దొంగ నాయకులకే అంత ప్రతాపం ఉంటే నీతి నిజాయితీగా ప్రజలు మనసు గెలుచుకుని ఓట్లు వేయించుకున్న మాకెంత ఉంటుందో చూపిస్తామంటూ హెచ్చరించారు. ఎంపీపీ, జడ్పీటిసి డౌన్డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిచ్చలవాండ్లపల్లి సర్పంచ్ సురేంద్ర, తేట్టు ఉపసర్పంచ్ భాస్కర్, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అయూబ్ బాషా, యూనిట్ ఇంచార్జ్ లక్ష్మన్న, పులగంటి సూరి, రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి సదాశివ, పార్లమెంట్ కార్యదర్శి మోహన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు రజాక్, బాబు,శంకర్ రెడ్డి, రమేష్,మధుకర్ రెడ్డి, చంద్రశేఖర్ రాజు, లక్ష్మన్న,నరసింహులు,సమీర్, మల్లికార్జున, ఆలంవలి తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య కళాశాలలో అంతర్జాతీయ మలాల దినోత్సవం



రాజంపేట, మేజర్‌న్యూస్: అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజంపేట నందు శుక్రవారం అంతర్జాతీయ మలాల దినోత్సవ వేడుకలు టచ్ స్టోన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని తరగతుల విద్యార్థులకు బాలిక విద్యలో సమస్యలు, వాటి పరిష్కారాలు అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పి సుజిత మొదటి బహుమతి సాధించగా, కె షకీబ్ అహ్మద్ ద్వితీయ బహుమతి, ఏ స్నేహలతా రెడ్డి తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణలు ప్రతిభచాటిన విజేతలను అభినందించి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో బాలురతో సమానంగా బాలికలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మలాల బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. బాలికలు ప్రతి ఒక్కరూ విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి దేశానికి మరింత పేరు ప్రఖ్యాతలు తేవాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండ్ఎస్ విభాగాధిపతి డాక్టర్ బి బాలనాగేంద్ర ప్రసాద్, టచ్ స్టోన్ కో-ఆర్డినేటర్ పి విజయ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా కారాగారంలో సదస్సు

మొదటిపేజీ తరువాయి

ఇండియా ప్రచారం 2024 లో భాగంగా జైళ్లల్లో ఉన్న బాల నేరస్తులను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం ఈ ప్రచార ముఖ్య ఉద్దేశమన్నారు ఈ పాన్ ఇండియా ప్రచారం -2024 కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, రాజంపేట, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల, కమలాపురం జైళ్ళల్లో నిర్వహించడం జరుగుతుం దని చెప్పారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఉచిత న్యాయ సహాయం, రక్షణ సలహా వ్యవస్థ ను, పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలియజేశారు. అనంతరం ఖైదీల భోజనాలను పరిశీలించారు, ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ కృష్ణవేణి, డిప్యూటీ జైలర్, మహిళా పారా లీగల్ వాలంటరీలు, కోర్టు సిబ్బంది, మహిళ ఖైదీలు పాల్గొన్నారు

## మండలంలో సుగవాసి పర్యటన




ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : రాజంపేట టిడిపి నేత సుగువాస బాలసుబ్రమణ్యం ఒంటిమిట్ట మండలం సాలాబాదు గ్రామంలో శుక్రవారం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు ఆయనకు పూలమాలలతో స్వాగతం పలికారు. ఆత్మీయ సమావేశంలో ఆ గ్రామ సమస్యలపై నాయకులు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో గ్రామంలోని సమస్యలను క్షేత్రస్థాయికి తీసుకొని పోయి సత్వరమే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా నడింపల్లి గ్రామంలో పర్యటించగా నీటి సమస్య ఎక్కువగా ఉన్నదని తెలపడం జరిగింది. వర్షాలు సకాలంలో కురవని కారణంగా అన్ని గ్రామాల్లో నీటి సమస్య ఉన్నదని ఈ సమస్యపై స్పందించి పరిష్కారం చూపుతామన్నారు. చింతరాజు పల్లె గ్రామంలో వెలిసిన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు బాణా సంచాలతో ఆహ్వానం పలికి ఆలయం వద్దకు తీసుకుని పోయి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆ గ్రామ సర్పంచ్ ప్రతినిధి బొడ్డే. వెంకటరమణ విందు కార్యక్రమం నిర్వహించగా పాల్గొనడం జరిగింది. మారయ్య గారి పల్లె గ్రామంలో పర్యటించడం జరిగింది. ఆ సమావేశంలో స్థానిక సమస్యల గురించి గ్రామస్తుల ఆయనకు తెలియజేయడం జరిగింది. ఆయన స్పందించి సమస్యలన్నీ సకాలంలో పరిష్కారం చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యంలో కిరికిరి

మొదటిపేజీ తరువాయి

దీమలో ఉన్నారు. 10-15 కేజిలైతే 2 కేజీలు తక్కువ 20,పైనైతే 4 కేజీలు తక్కువ ఇస్తున్నారు (ప్రతి తూకంలో 2 కేజీలు తగ్గించి) ఈ పరిస్థితి యానాది కాలనీ లోనే కాకుండా పలు చోట్ల జరుగుతున్నాయి అని పేదలు వాపోతున్నారు కొందరు పరువుట్కోసం డీలర్లు ఐతే కొందరు పేదలపొట్టకొట్టే వారున్నారు.

**ఎమ్మెల్యేలు.. జరా చూడండి**

అపరిచితుడు సినిమాలో హీరో విక్రమ్ లాగా రేషను బియ్యం తిన్నోలని కలంభ కుంభిని పాఖంలో వేసి వేయించినట్లుగా(అది సినిమా), ఇప్పుడు ఎంఎల్‌ఏ లు ఆ పనే చేయాల్సి వుంది...

## రైతుసంఘం మండల అధ్యక్షుడుగా లక్ష్మిశేఖర్



సుండుపల్లి మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రైతు సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా లక్ష్మిశేఖర్,గౌరవ అధ్యక్షులుగా రెడ్డిచర్ల వెంకటయ్య,లక్ష్మిశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిది.ప్రధాన కార్యదర్శిగా గురిగింజ కుంట శివయ్య,సహాయ కార్యదర్శిగా తనుకు శివయ్య, మండల ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది ఈ మండల కమిటీ సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ రైతు సమస్యల పైన ఆయన వివరించారు అన్నమయ్య జిల్లాలో మూడు సంవత్సరాల నుంచి కరువు ఒక వైపున మరి ఒక వైపున అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు న్యాయం జరగలేదని జిల్లాలో దాదాపు 30 మండలలకు గాను 18 మండలాలు కరువు మండలంగా ప్రకటించి అరే 12 మండలాలు వదిలేయడం జరిగింది ఈ 18 మండలాలకైనా నష్టపోయిన రైతును గుర్తించి సరైన నష్టపరిహారం అందించడంలో గత ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.నూతనంగా ఏర్పడిన అధికార పార్టీ అయినా నష్టపోయిన రైతును కాపాడే విధంగా న్యాయం చేయాలని రైతుకు ఖరీఫ్ సీజన్ అనుకూలించింది ఈ రైతు ఇప్పుడు పెట్టుబడులు పెట్టే టైం వచ్చింది కాబట్టి రైతులు అప్పుల ఊబిలో కూరకపోయి ఉన్నారని ప్రభుత్వాలు రైతుకు రుణమాఫీ చేసి యధావిదంగా మళ్లీ రైతుకు అప్పు ఇచ్చే విధంగా ప్రభుత్వం సహాయం చేయాలి,సబ్సిడీ విత్తనాలు 90%తో సబ్సిడీ రైతులను కాపాడాలన్నారు.

## రామానాయునికోట వద్ద ఇసుక నిల్వలు స్వాధీనం



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలంలోని పెద్ద పాళ్యం పంచాయతీ, రామానాయునికోట సమీపంలో వున్న ఇసుక నిల్వలను శుక్రవారం అధికారుల బృందం పరిశీలించారు.మదనపల్లెకు చెందిన గనులు, భూగర్భ శాఖ సూపరిండెంట్ సుబ్రమణ్యం,తహసీల్దార్ అనిల్ కుమార్, సెబ్ సీఐ రామ్మోహన్,ఎస్ఐ తిప్పేస్వామి,మైన్స్ సర్వేయర్ దుర్గాదేవి,ఆర్ఐ వీరాఆంజనేయులు, వీఆర్వో సుబ్బారావు, ఇసుక నిల్వలను పరిశీలించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.పాఠశాల నిర్మాణానికి ఇసుక నిల్వ చేసుకున్నట్లు తెలిపారు.ఈ ఇసుక నిల్వలను 5294క్యూబిక్ మీటర్స్ ఇసుక ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఇసుకను స్వాధీనం చేసుకొని అనంతరం ఇసుకకు సంబంధించిన వ్యక్తికి నోటీసులు అందజేమని తెలిపారు. ఇసుక నిలువలకు సంబంధించి పూర్తి ఆధారాలు సమర్పించాలని నోటీసులు పేర్కొన్నారు. ఆధారాలు పరిశీలించిన అనంతరం కలెక్టర్ ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ నివేధికను జిల్లా కలెక్టర్ కు పంపుతున్నట్లు అధికారులు తెలిపారు.

## నగర పంచాయతీ అభివృద్దె ధ్యేయంగా కృషి

### డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన దిశగా ముందడుగు

### శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : నగర పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తానని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, శుక్రవారం నగర పంచాయతీలోని గండ్లూరు కాలనీ, బీడీ కాలనీ మరియు సొసైటీ కాలనీలలోని డ్రైనేజీ కాలువలను టిడిపి యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి మరియు అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ అస్త వ్యస్తం పై పరిష్కారం దిశగా పనిచేయాలని అధికారులకు తెలిపారు, కమలాపురం నగర పంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తామని నగర పంచాయతీ పరిధిలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని గత పాలకుల నిర్లక్ష్యమే అందుకు కారణమన్నారు, ఎక్కడెక్కడ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందో గుర్తించి ముందుగా అక్కడ పనులు చేపట్టాలని ఆయన తెలిపారు, వర్షాకాలం వస్తున్నాయని వర్షపు నీరు రోడ్లపై నిలిచి ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందని అలా జరగకుండా డ్రైనేజ్ కాలువ పనులను పూర్తిచేసి నీరు నిలవకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారం చూస్తామన్నారు. ఈ కార్యక్రమములో పబ్లిక్ హెల్త్ ఈ.ఈ చెన్నకేశవరెడ్డి, డి.ఈ.ఏ.ఈ నగర పంచాయతీ కమిషనర్ రాముడు, సీనియర్ అసిస్టెంట్ నగర పంచాయతీ సిబ్బంది, కడప పార్లమెంట్ టిడిపి ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఖాద ర్బాషా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ టిడిపి నాయకుడు జంపాల నరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు రాఘవరెడ్డి, కడప పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్లారెడ్డి, ఐటిడిపి నబి రసూల్, జిల్లా టిడిపి ముస్లిం నాయకులు రెడ్డి కరీం, వాసుదేవ రెడ్డి కంకర సుబ్బారెడ్డి, దివాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్లు బాబు మహమ్మద్, రఫీ, పల్లె రామ సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దాది రామయ్య, నరేంద్ర, పాల్గొన్నారు..

## మంగంపేట నిర్వాసితులకు పునరావాస పనులను వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి,మేజర్ న్యూస్ : మంగంపేట నిర్వాసితులకు పునరావాస పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగంపేట బేరైట్స్ ప్రాజెక్టుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఏపీఎండిసి అధికారి మంగంపేటలో గల బేరైట్స్ ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ అంశాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగంపేట బేరైట్స్ ప్రాజెక్టు నిర్వాసితులకు చేపడుతున్న పునరావాస పెండింగ్ పనుల గురించి ఆర్ అండ్ బి, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, తదితర శాఖలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. భూ సేకరణ మరియు పట్టాల పంపిణీలో ఏవైనా పెండింగ్ పనులు ఉంటే త్వరగా వాటిని పూర్తి చేయాలని డిఆర్ఓ మరియు తాసిల్దార్ను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ రావు, రాజంపేట ఆర్డీవో మోహన్ రావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ సహదేవరెడ్డి, పిడి హౌసింగ్ సాంబశివయ్య, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి ప్రసన్నకుమార్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారి దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి తిరుణాల



సుండుపల్లి, మేజర్‌న్యూస్ : మం డల పరిధిలోని ముడుంపాడు పంచా యతీ పింఛా ప్రాజెక్టు, సమీపంలో వెలసిఉన్న శ్రీ ప్రసన్న ఆజనేయస్వామి తిరణాల మహోత్సవం సందర్బంగా రోజులుగా ప్రతేక పూజలు ఆకుపుజ, హెూమాలు, నిర్వహించారు.శుక్రవారం ఉదయం 8 గంటలకు స్వామివారి రుద్రాభిషేకము, ఆకుపూజ, అర్చన, నైవేద్యం, తీర్థప్రసాదాలు, మధ్యాహ్నం 4.30 నుండి 6:00 గంటల వరకు శుభ ధనుర్లగ్నమందు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము అంరగంగ వైభవముగా నిర్వహించారు. కందల వీరాంజనేయులు, సుప్రజ, కుటుంబ సభ్యులు అన్నదానం.రాత్రి 8 గంటలకు సానవల చిన్నమ్మ కథ, మేళతాళాతో, బాణ సంచాలతో, విద్యుత్ దీపాలంకరణలతో అత్యంత వైభవంగా చాందిని బండ్లు కట్టి మొక్కలు తీర్చుకుంటారు.

సూర్య www.SURYAA.com
గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతున్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను
కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు, బద్వేలు రూరల్, బద్వేలు అర్బన్, గోపవరం, బి.కోడూరు.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# ఇళ్లపై వెళుతున్న 11 కె.వి విద్యుత్‌లైన్‌ను మార్చండి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం దమ్మన పల్లి గ్రామపంచాయతీ పరిధిలో నివాసం ఉన్న వారు తమ ఇళ్లపై ఉన్న 11 కెవి విద్యుత్ లైన్‌ను మార్చాలి అని గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులను కోరు చున్నా రు. ఇండ్లపైన విద్యుత్ తీగలు ఉండడం వలన అందులో విద్యుత్ సరఫరా అవకాశం ఉన్నందున విద్యుత్ తీగలను మార్చాలని ప్రజలు కోరుతున్నారు రెండు సంవత్సరాల కిందట విద్యుత్ వైర్లు తెగి భార్యాభర్తలు మృతి చెంది వారి పిల్లలు అనాధలుగా మిగిలారు అని తెలిపారు. ఇటువంటి ప్రమా దాలు మరల జరగకుండా ఇండ్లపైన ఉన్న వైర్లను తొలగించి ఊరు బయట ఉన్న తిప్పపై నుండి విద్యుత్‌లైన్ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అక్రమ బియ్యాన్ని పట్టుకున్న సీఐ నాగరాజు

పెండ్లిమర్రి మండలం లో అక్రమ బియ్యాన్ని తరలిస్తున్నారని సమాచారం రావడంతో పెండ్లిమర్రి సీఐ నాగరాజు తనసిబందితో వెళ్లి దాడులు చేయగా 500 కేజీల బియ్యాన్ని రెండు ఆటోలను సీజ్ చేసి, డ్రైవర్ పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నిమ్మనపల్లెలో రెండు టిప్పర్ల సీజ్



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసినట్లు నిమ్మనపల్లె ఎస్ఐ లోకేశ్ రెడ్డి తెలి పారు. గురువారం కందూరు నుం చి ఇసుకను అక్రమంగా రెండు టిప్పర్లలో తరలిస్తున్నట్లు సమాచా రం రావడంతో వెళ్లి తనిఖీలు చేపట్టామన్నారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను పట్టుకున్నట్లు చెప్పారు. వాటిని సీజ్ చేసి తహశీల్దారుకు అప్పగించినట్లు ఎస్.ఐ తెలిపారు.

# నేడు తంబళ్లపల్లెలో విద్యుత్ అంతరాయం

తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మండల పరిధిలో నేడు (శనివారం) మెయింటెనెన్స్ పనుల కారణంగా నాలుగు గంటలపాటు విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని ఈ విషయమై విద్యుత్ శాఖ ఏఈ శేషుబాబు మాట్లాడుతూ శనివారం తంబళ్లపల్లె, గోపి దిన్నే, కన్నెమడుగు, కోసువారిపల్లి, కుక్కరాజుపల్లి 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్లు పరిధిలో విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు, సబ్ స్టేషన్లు మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 8.30 గంటల నుండి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఈ విషయాన్ని రైతులు, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ఉపాధి కూలీల వేతనాలు ఎప్పుడో...!!

తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మండలంలో మూడు మాసాలు గా ఉపాధి హామీ కూలీలు రెక్కలు ముక్కలు చేసుకుని పనులు చేస్తే ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని ఉపాధి హామీ కూలీలు మొరపెట్టుకుం టున్నారు. మండలంలోని తంబళ్లపల్లె,పరసతోపు,గోపిదిన్నె,ఆర్ ఎన్ తాండ, కోసువారిపల్లి,బాలిరెడ్డిగారిపల్లి,గుండ్లపల్లి, కొట్టాల, రేణిమాకులపల్లి, కోట కొండ, ఎద్దులవారిపల్లి పంచాయతీలలో పెద్ద ఎత్తున ట్రెంచీలు, ఫారం పాండ్స్, చెరువుల ఆయకట్టులోని కాలువల నిర్మాణ పనులు, నీటి నిల్వ పను లు ముమ్మరంగా చేపట్టారు. ఇందుకు సంబంధించి మండలంలోని 21 పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి సుమారు కోటి రూపాయలు వరకు కూలీలకు బిల్లులు చెల్లించాల్సి ఉంది. మూడు మాసా లుగా ఉపాధిహామీ బిల్లులు చెల్లించకపోవడంతో దినసరి కూలీలు జీవనానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాస్థాయి ఉపాధి హామీ ఉన్నతాధికా రులు వెంటనే స్పందించి తంబళ్లపల్లె మండలంలో జరిగిన ఉపాధి హామీ బిల్లు లు చెల్లింపులకు చర్యలు చేపట్టాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

### వ్యక్తి ఆత్మహత్య



కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురానికి చెందిన సుబ్రహ్మ ణ్యం (35) వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కున్నాడని ఎస్ఐ హృషికేశవరెడ్డి తెలిపారు సుబ్ర హ్మణ్యం కడప మునిసిపాలిటిలో స్వీపర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు, ఆత్మ హత్యకు కుటుంబ కలహాలే కారణం తెలుస్తోంది. మృతు నికి భార్య ఇందిర, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# బాలికను హత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి




మదనపల్లె,మేజర్ న్యూస్ : గత ఆదివారం నంద్యాలజిల్లా, పగిడ్యాల మండలం, ముచ్చుమర్రి గ్రామంలో 8 సంవత్సరాల వాసంతి అనే బాలికపై హత్యాచారం చేసి ఇంకా బాలిక మృతదేహం కూడా దొరకని విధంగా ప్రవర్తించిన దుండగులను కఠినంగా శిక్షించాలని "ఐద్వా" మదనపల్లి పట్టణ కమిటీ డిమాండు చేసింది.ఈ దురాగతాన్ని ఖండిస్తూ మదనపల్లిలో శు క్రవారం ధర్నా నిర్వహించారు.ధర్నాలో ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ, సిఐటియు జిల్లా కోశాధికారి హరిశర్మ మాట్లాడుతూ ఈదుర్ఘటను ఖండిం చారు. ఇటువంటివి భవిష్యత్తులో జరుగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, దోషులను కఠినంగా శిక్షించాలని,పోలీసులు అప్రమ త్తంగా ఉండాలని కోరారు.రాష్ట్రంలో ఇటీవల అనకాపల్లి,ఇతర ప్రాంతాల్లోనూ మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి వీటిని అరికట్టాలని పేర్కొన్నారు.ఇటీవల సోషల్ మీడియాలో, టీవీలో, సినిమాల్లోనూ మహిళల పట్ల ఏమాత్రం గౌరవం లేకుండా,విలువల లేకుండా ప్రసారాలు వస్తున్నాయని ఇటువంటి వాటి వల్ల సమాజానికి ఎంతో నష్టం జరుగుతుందన్నారు.ఇటువంటి తిరిగి జరిగితే వీటికి వ్యతిరేకంగా "ఐద్వా" మహిళా ఉద్యమం చేస్తుందన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో "ఐద్వా" పట్టణ నాయకురాళ్లు రెడ్డిప్రసూన,భాను,లక్ష్మీదేవి,రాజమ్మ,లక్ష్మీ,వెంకటమ్మ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

## రాయచోటి ఆర్డీవో రంగస్వామి



రామాపురం మేజర్ న్యూస్: ప్రభుత్వ భూములు. చెరువులు. కుంటలు. వంకలు. వాగులు. ఆక్ర మిస్తే చర్యలు తప్పవని రాయచోటి ఆర్డీవో రంగస్వామి అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇసుక మట్టి రవాణా చేయాలంటే అధికారుల అనుమతి తీసుకోవాలని ఆయన అన్నారు. ఆయా గ్రామాలలో ప్రభుత్వ భూములను కబ్జా కాకుండా చూసుకోవాలని విఆర్ఓలకు ఆయన సూచించారు. అనం తరం కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను త్వరగా పూర్తిచేయాలని ఆయన తాసిల్దార్‌కు విఆర్వోలకు సూచించారు. కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీని వాసులు. డిప్యూటీ తాసిల్దార్ సిద్దేశ్వరరావు. ఆర్ఐ రవికుమార్. వీఆర్వో విగ్నేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని ప్రభు త్వ బాలుర ఉన్నత పాఠశాలను ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఆకస్మికంగా మధ్యాహ్న భోజ నాన్ని తనిఖీ చేశారు. సందర్భం గా ఎంపీడీవో కోటేశ్వరరావు ప్రధానోపా ధ్యాయురాలతో మెర్సీ మాలినితో మాట్లాడుతూ, ప్రస్తుత వస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎలాంటి అనారోగ్యాలు రాకుండా, చూసుకోవాలని అన్నారు. ప్రస్తుతం డయేరియా వ్యాధి రాకుండా కలుషితమైన నీటిని త్రాగకుండా చూసుకోవలసిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని అన్నారు. ఆర్డబ్ల్యూసీఐ అల్లా బకాష్ మాట్లాడుతూ నీటిని పరీక్షించి అందులో ఉన్న మినరల్ శాతాన్ని తెలియజేశాడు. పాఠశాల చుట్టూ శానిటేషన్, క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. వంటశాల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సంద ర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఈఓ. పిఆర్డి మురారి, పంచాయతీ సెక్ర టరీ శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్కా బీటర్లకు కౌన్సిలింగ్



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల టౌన్‌లోని మట్కా బీటర్‌లకు పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ మరియు ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా తెలియజేస్తూ పులివెందుల ఎస్‌డిపిఓ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు పులివెందుల అర్బన్ పోలీస్‌స్టేషన్ ఇన్స్పెక్టర్ అయిన ఏ మోహన్ కుమార్ రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితోటి పులివెందుల టౌన్ లోని మట్కా స్థావరాలపైన దాడులు నిర్వహించగా, పులివెందుల టౌన్‌లోని క్రిస్టియన్‌లో మల్లెం దేవదాసు, మట్కా రాస్తూ ఉండగా అతనిని పట్టుకొని అతని వద్దనుండి 1500 రూపాయల డబ్బును సరిపడు మట్కా స్లిప్పులను స్వాధీనం చేసుకొని అతని పైన పులివెందుల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక పైన పులివెందుల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా మట్కా గానీ, పేకాట గానీ ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లైతే వారిపైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని పులివెందుల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ హెచ్చరించడ మైనది. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ చౌక దుకాణాన్ని పునర్ ప్రారంభించిన ముక్కా



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండలం బొమ్మ వరం గ్రామం నందు సమతా సైనిక్ దళ్ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు చౌడవరం సుబ్బ నరసయ్య ఆహ్వానం మేరకు రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి బొమ్మ వరం గ్రామానికి విచ్చేసి చోడవరం సుబ్బ నరసయ్య నిర్వహించే ప్రభుత్వ చౌకదుకాణాన్ని పునర్ ప్రారంభించారు ఈ కార్యక్రమా నికి విచ్చేసిన రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ రూపానంద రెడ్డికి డప్పు వాయి ద్యాలు నడుమ బాణ సంచులు పేలుస్తూ దారి పొడవునా పువ్వులు చల్లుతూ జన సమూహముతో చౌడవరం సుబ్బ నరసయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సమతా సైనిక నాయకులు పోలంరెడ్డి మల్లికార్జున జట్టి చిరంజీవి కాలవ శివకుమార్ రామయ్య శీను పలువురు పెనగలూరు చిట్వేల్ దళిత నాయకులు ఉద్యమకారులు పాల్గొన్నారు

## మామిడి పంటపై సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### ఉద్యానశాఖధికారిణి టి.నాగమణి



రామాపురం మేజర్ న్యూస్: మామిడి పంటల దిగుబడికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖ అధికారి నాగమణి అన్నారు మండలం లోని సుద్దమల్ల , నల్లగుట్టపల్లి గ్రామాల రైతుల కు మామిడి పంటలో కాయల కోత తర్వాత ఆచరించవలసిన సస్యరక్షణ మరియు సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లా డుతూ మామిడిలో కాయలు కోసినప్పటి నుండి తగు జాగ్రత్త లను పాటించి నట్లైతే నాణ్యతతో కూడిన మంచి దిగుబడులు పొంద వచ్చని రైతులకు సూచించారు. కాయలు కోసిన తర్వాత 15-20 రోజులు చెట్లకు విశ్రాంతి నిచ్చిన తర్వాత కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని సూచంచారు. గుబురుగా పెరిగిన చెట్లలో సూర్య రష్మి , గాలి లోపలికి ప్రసరించెల తలపైన కొమ్మలను, తూర్పు పడమర దిక్కులలో ఉన్న కొమ్మలను, ఎండుపుల్ల , చీడ పీడలు ఆశించిన కొమ్మలు, తొడిమ కొమ్మలను, ఎండి పోయిన పూత కాడ లను కత్తిరించి తొలగించాలని తెలిపారు. కత్తిరింపులు చేసిన వెంటనే కోసిన కొమ్మ భాగానికి చెట్టు పూర్తిగా తడిచేల 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వివరించారు. తొలకరి వర్షాలు పడగానే వాలుకు అడ్డంగా దున్నాలి. జులైలో పచ్చిరొ పైర్లయిన జనుము, జిలుగా, పెసర, అలసంద, ఉలవలు, పిల్లిపెసర లాంటి పంటలు వేసి పూత దశలో కలియ దున్నలని సూచించారు. జింక్, బోరాన్ ధాతువుల లోపాలను నివా రించ దానికి 5 గ్రాముల జింక్ సల్ఫేట్, 2 గ్రాముల బోరాన్ లీటరు నీటికి లేదా ఫార్ములా-4 పొడిని లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి 15 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలని వివరించారు. ప్రతి మామిడి రైతు డ్రిప్ పద్ధతిని పాటించలన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది ప్రవీణ్ కుమార్ రెడ్డి, లక్ష్మీ దేవి రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డి గ్రంథాలు సమర్పణ

### గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి వెల్లడి



మదనపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక శాఖ గ్రంథాలయ భవనంలో గ్రంథాలయ అధికారిణి వసంత కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రఖ్యాత పద్య కవి,బహు గ్రంథకర్త,ప్రొద్దుటూరుకు చెందిన శిశు వైద్య నిపుణులు డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డి గ్రంథములు విశ్రాంత బ్యాంకు మేనేజర్ వై.శ్రీనివాసులు రెడ్డి,ప్రజా చైతన్య స్రవంతి అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు, ప్రఖ్యాత పద్య కవి పండిత వాసా కృష్ణమూర్తిల చేతుల మీదుగా గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వసంత కుమారి మాట్లాడుతూ ప్రజా చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో జరుగుతున్న సాహిత్య సేవలను కొనియాడారు.కథా నవలా రచయిత టీ.ఎస్.ఏ కృష్ణమూర్తి,డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డిలు ప్రచురించిన 45 గ్రంథాలను గురించి సభికులకు వివరిస్తూ శిశు వైద్యులుగా సామాజిక సేవలను,సాహితీవేత్తగా అవిరాళ కృషిని గుర్చి ప్రసంగించారు.అలాగే కర్పూర వసంత రాయలు,పుట్టపర్తి నారాయణాచార్యుల జీవితం,కవిత్వం వ్యక్తిత్వం, వజ్రాలగ్గం,మీరా భజనలు,విద్యార్థి వ్యాకరణం,దువ్వూరి రామిరెడ్డి కవిత్వం–వ్యక్తిత్వం, అశ్రు గీతి,ద్రౌపది ఒక ప్రతి,రేనాటి పలుకుబడులు,దువ్వూరి రామిరెడ్డి కావ్య విశ్లేషణ,ఒక ప్రతి,శ్రీనాథుని చాటువులు,శ్రీనాథుని చాటువుల్లో నానావర్ణ వనితా వర్ణనం కవితా వైదగ్ధ్యం,తుషార ప్రతిమ,పిల్లల ఆరోగ్యం మానసిక సమస్యలు,యుబ అండ్ లవ్,కిట్స్ కవితవైభవం,శృంగార తిలకం,ప్రభాకరోదాహరణము తదితర గ్రంథాలను లైబ్రేరియన్ వసంత కుమారికి అందజేశారు.దేవ దేవుడు,శ్రీకృష్ణ భగవానుడు,గ్రంథాన్ని ప్రత్యేకంగా శ్రీనివాసులు రెడ్డి లైబ్రరీకి బహుకరించారు.ఈ కార్యక్రమంలో కొడవటి ప్రభాకర్,గనముక్కల శ్రీధర్,ఎన్.శ్రీనివాసులు నాయుడు,ఆనంద రెడ్డి,బండి రెడ్డెప్ప,నాట్యాచారిని సరస్వతి పుర ప్రముఖులు,పాఠకులు,గ్రంథాలయ సిబ్బంది శిరీష,జయమ్మ మరియు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తొండూరు, మేజర్‌న్యూస్ : శనివారం మరమ్మతు పనుల్లో భాగంగా విద్యుత్తు సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని తొండూరు విద్యుత్ శాఖ ఎఇ బి రమేష్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తొండూరు, మల్లెల, భద్రంపల్లి, ఉడవగండ్ల, సంతకొవ్వూరు,అగడూరు,గోటూరు గ్రామాలలో ఉన్న సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న ఫీడర్లకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపార్ను ప్రమాదకరంగా ఉన్న తీగలు, కంప చెట్లను తొలగించుటకు లైన్ క్లియర్ తీసుకుంటున్నామని మెరుగైన విద్యుత్తును అందజేయడం కోసం అన్నార్ను ఆయా గ్రామాల సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె మండలంలోని పరసతోపు పంచాయతీ కొండకింద మేకలవారిపల్లికు చెందిన శ్యామ్ కుమార్ రెడ్డి(46)మధుప్రియ దంపతులు 2019 లో జీవనోపాధి కోసం కువైట్ వెళ్లారు. శ్యామ్ కుమార్ రెడ్డి కువైట్లో పెట్రోల్ బంక్ ల నిర్వాహకుడుగా పనిచేస్తుండగా భార్య మధుప్రియ గృహిణిగా ఉండేది. ఈనెల 10వ తేదీన శ్యామ్ కుమార్ రెడ్డికి హఠాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడే చికిత్సలు చేయించారు. అయినా ఫలితం లేక మృత్యువాత పడ్డాడు. ఈ విషయాన్ని మధుప్రియ, కుటుంబ సభ్యులు అక్కడే ఉండటంతో తన స్వగ్రామం కొండకింద మేకలవారిపల్లిలోని బంధువులకు ఫోన్ ద్వారా తెలియజేశారు.అయన మృతి విషయం తెలియగానే కొండ కింద మేకలవారిపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహం శుక్రవారం సాయంత్రం తన స్వగ్రామం కొండకింద మేకలవారిపల్లికి కువైట్ నుండి తరలి రావడంతో అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు.

## మొహరం పండుగకు ప్రసాద్ బాబుకు ఆహ్వానం



రాయచోటి, మేజర్ న్యూస్: చిన్నమండెం మొహరం (పీర్ల) పండుగ ఉత్సవానికి రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబును శుక్రవారం నాడు కలసి ప్రత్యేక ఆహ్వానితులుగా రావాలని కమిటీ మెంబర్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. చిన్న మండం టౌన్ లో బుదవారం శ్రీ హజరత్ గంధపు పీరు వారి పీర్ల పండుగ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కడప వాస్తవ్యులు షేక్ రియజుద్దీన్ నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో గౌస్ సాబ్,సాదక్ అలి ఖాన్,ముషయద్ అలి ఖాన్,బాబ్జీ, ,సైపుల్లా ఖాన్, వాజిద్ ఖాన్, హిదాయత్ ఖాన్, అబిద్, రహమత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లు తొందరగా పూర్తి చేయాలి

### స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి



సుండుపల్లి, మేజర్‌న్యూస్: మండలం వ్యాప్తంగా మంజూరైన ప్రభుత్వ ఇండ్లు త్వరిత గతిన పూర్తి చేయాలి పెండింగ్ లో ఉన్న ఇండ్ల నిర్మాణాలన్నీ తప్పకుండా డిసెంబర్ నెల నాటికి పూర్తి కంప్లీట్ చేయాల నీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని లేనిచో తర్వాత హౌస్ వి వారికి ఎటువంటి ఇండ్లు మంజూరు కావు కూటమి ప్రభుత్వం మంజూరైన ఇండ్లను త్వరితగతిన నిర్మించుకోవడానికి అనుమతులు ఇచ్చుతూ తగిన నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ అమర్నాథ్ హౌసింగ్ జేఈ మురళీధర్ మరియు పంచాయతీ కార్యదర్శులు సురేష్ ఆనంద్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బంది వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## కౌలు కార్డులకు దరఖాస్తు చేసుకోండి

ఖాజీపేట మేజర్ న్యూస్ : 2024 సంవత్సరానికి సంబంధించి కౌలు కార్డులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఖాజీపేట మండల తహసిల్దార్ ఒక ప్రకటనలో తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ రైతులు వారి పొలానికి సంబంధించి విత్తనాలు ఎరువులు పంట బీమా పంట నష్టం కొరకు కౌలు కార్డు అవసరమని కావున కౌలు రైతులు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాలు పొందాలన్నారు భూ యజమాని ఆధార్ కార్డు భూమి పాస్ పుస్తకం కౌలు రైతు ఆధార్ కార్డు బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ తో పాటు పది రూపాయల రెవిన్యూ స్టాంపు పైన 11 నెలలకు భూ యజమానితో ఒప్పంద అగ్రిమెంటు వెంట తెచ్చుకోవాలన్నారు గ్రామ సచివాలయం వీఆర్వో ద్వారా అవును కార్డు పొందాలని రైతులకు సూచించారు పాత కార్డులు రెన్యువల్ చేసుకోవచ్చన్నారు గ్రామ రైతు సేవ కేంద్రంలో ఉండే గ్రామ వ్యవసాయ సహాయకులకు ఒక కాపీ అందజేయాలని సూచించారు

## రూ.13102 కోట్లతో జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఆమోదం

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లాకు సంబంధించి 2024-25 లో రూ.13102 కోట్లతో జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఆమోదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బ్యాంకర్లతో జిల్లా సంప్రదింపుల కమిటీ(డిసిసి) జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డిఎల్ఆర్సి) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా 2023- 24 ఆర్థిక సంవత్సరంలో నాల్గవ త్రైమాసికం మార్చి 31 నాటికి బ్యాంకులు సాధించిన ప్రగతి, అలాగే 2024- 25కు ప్రతిపాదిత వార్షిక రుణ ప్రణాళిక అంశాలపై జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ జి.ఆంజనేయులు కలెక్టరుకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2023–24 వార్షిక రుణ ప్రణాళికలో మార్చి 31 నాల్గవ త్రైమాసికం చివరినాటికి జిల్లాలో మొత్తంగా రూ.11,514 కోట్లు లక్ష్యం కాగా, రూ. 14,678 కోట్ల రుణాలు అందించి 127.46 శాతం ప్రగతి సాధించడంపై బ్యాంకర్లను కలెక్టర్ అభినందించారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా జిల్లా ఆర్థిక ప్రగతికి విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. గత సంవత్సరం ప్రాధాన్యత రంగంలో మనం సాధించిన ప్రగతి ఎంత, ఈ ఏడాది సాధించాల్సిన లక్ష్యం ఎంత అన్నది ముఖ్యం. ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలకు అధిక ప్రాధాన్యతతో దాదాపు 40 శాతం మేర రుణాలు ఇవ్వాల్సి ఉంటుందని... ఈ విషయాన్ని బ్యాంకర్లు తమ కిందిస్థాయి బ్రాంచ్ లకు కూడా తెలియజేసి రుణాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. 2024 - 25 కు ప్రవేశపెట్టిన రూ. 13102కోట్ల వార్షిక రుణ ప్రణాళికలో ప్రాధాన్యత రంగాలకు రూ.11338కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగాలకు. 1764 కోట్లు ప్రతిపాదించడం జరిగిందన్నారు. ప్రాధాన్యత రంగాలు మరియు ప్రభుత్వ పథకాల రుణాల మంజూరులో బ్యాంకర్లు తమ లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలన్నారు. ఈ ఏడాది ప్రతిపాదిత వార్షిక రుణ ప్రణాళికలో వ్యవసాయ రుణాలు రూ.9586కోట్లు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు రూ. 116 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ 16 కోట్లు మొత్తంగా వ్యవసాయ రంగానికి రూ 9718 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. వ్యవసాయ ఆధారిత అన్నమయ్య జిల్లాలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మరియు ప్రోత్సహించడం కొరకు సూక్ష్మ చిన్న మధ్య తరహా యూనిట్లు లకు రూ.1159 కోట్లు రుణాలు అందించాలని ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. అలాగే గృహ నిర్మాణాలకు రూటు 133 కోట్లు, విద్యా రుణాలు 58 కోట్లు, ఇతరత్రా రుణాలకు రూ.270 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. మాజీ ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్, గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని మహిళా సంఘాలకు జీవనోపాధికి నిర్దేశించిన రుణాలు, స్టాండప్ ఇండియా అంశాలలో నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు బ్యాంకర్లు తమ వంతు తోడ్పాటు అందించి అధికంగా రుణాలు ఇవ్వాలన్నారు. వీధుల్లో చిరు వ్యాపారులు, చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి పెట్టుబడి కింద బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు.

## ఎంపీ రమేష్ నాయుడుని కలిసిన ఎమ్మెల్యే



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : పోట్లదుర్తి నందు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, పుత్త లక్ష్మిరెడ్డి కలవడం జరిగింది. ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఆయన ఎంపీగా గెలిచిన తర్వాత మెట్ట మెదటి సారిగా కడప వచ్చిన సందర్భంగా , పోట్లదుర్తి లోని ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది . ఈ సందర్భంగా ఎంపీ రమేష్ నాయుడు కు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం రాజకీయ పరిణామాలపై చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.